# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 10, సెప్టెంబర్ 2024 | 16 పేజీలు


## రాజన్న ఆలయ విస్తరణ పనులకు శ్రీకారం

### విస్తరణకు శృంగేరి పీఠాధిపతి ఆజ్ఞను కోరిన ప్రభుత్వ విప్



2లో...

వేములవాడ, ప్రభాతవార్త: రాష్ట్రంలో అతి పెద్ద శైవ క్షేత్రం, దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ పనులకు శ్రీకారం చుట్టారు. రాజన్న స్వామి దర్శనం వేగంగా కల్పించేందుకు, ఆలయ విస్తరణ పనులను ప్రారంభించడానికి శృంగేరి పీఠం వారి అనుమతికై సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, సిఎంఓ ఓఎస్‌డి శ్రీనివాస్, ఆలయ ఈవో వినోద రెడ్డి, ఆలయ అధికారులు, అర్చకుల బృందం సోమవారం శృంగేరి పీఠాన్ని సందర్శించారు.




# నిర్లక్ష్యంతో పడకేసిన ప్రభుత్వాసుపత్రి

చిగురుమామిడి, ప్రభాతవార్త : చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నిర్లక్ష్యంతో పడకేసింది. ఆసుపత్రిలో అందాల్సిన కనీస సదుపాయాలు, మెడికల్ సేవలు అందడం లేదని ప్రజలు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రిలో గత రెండు నెలల నుండి ల్యాబ్ టెక్నిషియన్ లేకపోవడంతో రక్త పరీక్షలకు ఇబ్బంది కలుగుతుందని చికిత్స నిమిత్తం వచ్చే రోగులు ఆవేదన చెందుతున్నారు. సిబ్బంది ఇష్టారాజ్యంగా విధులకు ఎగనామం పెడుతున్నారు. సిబ్బంది సెలవు పెట్టకుండానే విధులకు గైర్హాజర్ అవుతూ తరువాత వచ్చి యథేచ్ఛగా సంతకాలు చేసుకుంటున్నారని తెలుస్తోంది. సెప్టెంబర్ నెలలో హాజరు రిజిస్టర్‌లో కనీసం పేర్లు కానీ, సంతకాలు కానీ, సెలవు పెడితే కనీసం సీఎల్ వేయడం లాంటివి కూడా రిజిస్టర్‌లో కనిపించకపోవడం విడ్డూరం.

2లో..

ఇష్టారాజ్యంగా విధులకు ఎగనామం పెడుతున్న సిబ్బంది

ల్యాబ్ పరీక్షలు కరువు, అన్ని రకాల మందులు అందుబాటులో లేవు

# హైడ్రాపై విశ్వాసం పోతోంది



2లో...

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామలను అమలు చేయకపోవడం పట్ల ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను దారి మళ్లించేందుకు హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రామాలాడుతోందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు.

పేదల జోలికోస్తే ఊరుకునే ప్రసక్తే లేదు

సభ్యత్వ నమోదులో కరీంనగర్ టాప్ ఉండాలి

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్






# పిల్లలలో పోషణ స్థాయి పెంచాలి

### పోషణ అభియాన్ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

2లో...

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : పిల్లల్లో పోషణ స్థాయి పెంచి మహిళలలో రక్తహీనత రాకుండా చూడడానికే పోషణ అభియాన్ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాలోని మహిళా అభివృద్ధి శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ అభియాన్ పథకం ద్వారా గ్రామ స్థాయి, మండలస్థాయి, జిల్లా స్థాయిలలో పోషణ్ అభియాన్‌పై పలు కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది.




GAYATRI BANK गायत्रि बैंक గాయత్రి బ్యాంక్

THE GAYATRI CO-OPERATIVE URBAN BANK LTD.

(Regd. No. MSCS/CR/1290/2019, RBI License No. UBD: Hyd.AP/26P/24-05-2000) Multi State Co-Operative Bank

# 7-1-72,73,74, Gayatri Towers, Near Tahasil Chowrasta, Jagtial-505 327 (Dist.) Telangana State.

AUDITED FINANCIAL STATEMENT OF BALANCE SHEET FOR THE YEAR 2023-24. FORM - 'A' — Amount in Rupees

| LIABILITIES | Sch. No. | AS ON 31-03-2024 | AS ON 31-03-2023 | ASSETS | Sch. No. | AS ON 31-03-2024 | AS ON 31-03-2023 |
|---|---|---|---|---|---|---|---|
| | | | | Cash Balance | 6 | 53,49,89,574.00 | 52,85,88,666.00 |
| Paid up share Capital | 1 | 66,12,10,514.00 | 58,34,39,317.00 | Balances with Banks & Call Money | 7 | 69,15,42,516.90 | 71,11,48,759.89 |
| Reserves & Surplus | 2 | 62,23,79,038.33 | 53,32,03,156.84 | Investments | 8 | 433,52,65,237.00 | 363,02,52,056.00 |
| Deposits | 3 | 1475,95,26,283.39 | 1321,65,49,072.41 | Loans & Advances | 9 | 1050,80,54,653.70 | 947,44,31,833.71 |
| Borrowings | 4 | 0.00 | 0.00 | Fixed Assets | 10 | 31,30,39,086.91 | 26,34,13,522.21 |
| | | | | Other Assets | 11 | 27,27,43,931.48 | 35,35,61,210.62 |
| Other Liabilities & Provisions | 5 | 61,25,19,164.27 | 62,82,04,502.18 | TOTAL ASSETS | | 1665,56,34,999.99 | 1496,13,96,048.43 |
| | | | | Off-Balance Sheet Items | 12 | 21,04,24,659.93 | 16,32,97,525.33 |
| TOTAL LIABILITIES | | 1665,56,34,999.99 | 1496,13,96,048.43 | [illegible] | 18 &19 | | |

PROFIT & LOSS ACCOUNT FOR THE YEAR 2023-24. FORM - 'B' — Amount in Rupees

| INCOME | Sch. No. | 2023-24 | 2022-23 | EXPENDITURE | Sch. No. | 2023-24 | 2022-23 |
|---|---|---|---|---|---|---|---|
| | | | | Interest expended | 15 | 80,32,97,885.46 | 69,97,34,849.50 |
| Interest Earned | 13 | 131,95,77,964.59 | 116,03,87,116.44 | Operating expenses | 16 | 38,42,96,878.10 | 37,10,83,281.65 |
| Other Income | 14 | 15,92,08,670.46 | 14,74,58,155.90 | Provisions and contingencies | 17 | 6,67,48,000.00 | 4,61,30,000.00 |
| TOTAL | | 147,87,86,635.05 | 130,78,45,272.34 | TOTAL | | 125,43,42,763.56 | 111,69,48,131.15 |
| | | | | Profit Before Tax | | 22,44,43,871.49 | 19,08,97,141.19 |
| | | | | Provision for taxation/ Tax Liability | | 7,03,78,738.00 | 6,65,71,409.00 |
| | | | | Net Profit For The year (after tax) | | 15,40,65,133.49 | 12,43,25,732.19 |
| | | | | [illegible] | | | |
| | | | | [illegible] | | 15,40,65,133.49 | 12,43,25,732.19 |

Sd/- Chief Executive Officer, The Gayatri Co-Op Urban Bank Ltd. — Sd/- Director, The Gayatri Co-Op Urban Bank Ltd. — Sd/- Director, The Gayatri Co-Op Urban Bank Ltd.

Sd/- Chairman, The Gayatri Co-Op Urban Bank Ltd. — Sd/- D.Siva Nageswara Rao & Co., Chartered Accountants

# నిర్లక్ష్యంతో పడకేసిన ప్రభుత్వాసుపత్రి






మొదటి పేజీ తరువాయి...

ఆసుపత్రిలో యుడీసీ డిప్యూటేషన్‌పై ఎప్పుడు వస్తాడో, ఎప్పుడు వెళ్తాడో తెలియదని, సీహెచ్ఓ అసలు విధుల్లో ఎప్పుడు ఉంటారో తెలియదని, కనీసం సెలవు పత్రం కూడా ఉండదని, ఫార్మసిస్ట్ కూడా గత రెండు నెలల నుండి ఖాళీగా ఉన్నదని, ఇక హెల్త్ విజిటర్స్ నలుగురు విధుల్లో ఉండరు, కనీసం సెలవు పత్రాలు కానీ, హాజరు రిజిష్టర్ సంతకాలు కానీ ఉండటం లేదు. ప్రభాతవార్త శుక్రవారం రోజున ఆసుపత్రిని సందర్శించగా యుడీసీ, సీహెచ్ఓ, హెల్త్ విజిటర్స్, ల్యాబ్ టెక్నీషియన్ ఎవరు కనిపించకపోవడంతో మెడికల్ ఆఫీసర్‌ను వివరణ కోరగా వారు లీవ్‌లో ఉన్నారని, లీవ్ పెట్టిన లెటర్లు అందుబాటులో లేవని తెలిపారు. ఇక సోమవారం రోజున చిన్న ముల్కనూర్ గ్రామానికి చెందిన పైడిపెల్లి అనిల్ తన భార్యకు జ్వరం రావడంతో చిగురుమామిడిలోని ప్రభుత్వాసుపత్రికి వచ్చి ఓపీ చూపించి రక్తపరీక్ష చేయించి మందులు తీసుకునేందుకు వస్తే ల్యాబ్ పరీక్షలు చేయించకుండానే సిబ్బంది పంపించారని వారు ప్రభాతవార్తకు తెలిపారు. ఇక గ్రామాల్లో ఏఎన్ఎంలకు ఇవ్వాల్సిన మందులు కూడా ఇవ్వడం లేదని, ఏఎన్ఎంలను పర్యవేక్షించాల్సిన హెల్త్ విజిటర్స్ ప్రతి రోజు హాజరు కావడం లేదని, గ్రామాల్లో వ్యాధుల బారిన పడిన వారి వివరాలు సేకరించి జిల్లా వైద్యాధికారికి పంపించాల్సిన నివేదికలు హెల్త్ విజిటర్స్ సకాలంలో పంపించడం లేదని తెలుస్తోంది. మండల వ్యాప్తంగా ఏడుగురు మెడికల్ ఆఫీసర్స్ ఇందుర్తి, నవాబుపేట, ముదిమాణిక్యం, రేకొండ, చిన్న ముల్కనూర్, సుందరగిరి, చిగురుమామిడిలో ఉండగా ఆయా గ్రామాల పరిధిలోని ప్రజలు వారిచే మెడికల్ సేవలు వినియోగించుకోవాలని ప్రభుత్వం నియమించింది. అంటే చిగురుమామిడి మండలానికి ప్రజా ఆరోగ్య సేవల్ని అందించటానికి ఏడుగురు డాక్టర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (హెల్త్ సబ్ సెంటర్స్) అందుబాటులు ఉన్నాయన్నమాట. కాబట్టి ఈ సీజన్‌లో పూర్తి స్థాయిలో వైద్య సేవల్ని తీసుకోవాలని సదరు డాక్టర్లు కోరుతున్నారు.

# పిల్లలలో పోషణ స్థాయి పెంచాలి

మొదటి పేజీ తరువాయి...





ఇందులో భాగంగానే ఈ సంవత్సరం సెప్టెంబర్ నెలమొత్తం 7వ రాష్ట్రీయ పోషణ మాసం 2024లో నాలుగు ముఖ్యమైన అంశాలపై కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పోషణ మాసం యొక్క కార్యక్రమాల ప్రణాళిక గురించి జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదటగా జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ బి.నరేష్ మాట్లాడుతూ పిల్లల్లో లోప పోషణను నివారించి, పోషణ స్థాయిని పెంపొందించుటకు మహిళల్లో రక్తహీనతను నివారించుటనే లక్ష్యంగా పోషణ్ అభియాన్ పథకం ద్వారా పోషణ మాసం అనే ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ మాసంలో ఒకటవ తేది నుండి 30 తేది వరకు ఒక నిర్దిష్టమైన ప్రణాళిక ద్వారా అంగన్వాడీ స్థాయి నుండి గ్రామ మండల జిల్లా స్థాయిలో ప్రత్యేకమైన కార్యక్రమాలు చేయడం జరుగుతుందని చెప్పారు. గ్రామస్థాయి ఆరోగ్య, పారిశుద్ధ్య , పోషణ దినంతో పాటుపిల్లల్లో పెరుగుదల పర్యవేక్షణ, పోషణ్ బి పడాయి బి రక్తహీనత అనే అంశాలపై కార్యక్రమం, పిల్లలకు పరిపూరకమైన ఆహారం అందించడం పోషక ఆహారం పద్ధతులు హ్యాండ్ వాష్ పద్ధతుల పైన అవగాహన కల్పించడం, సాంకేతిక అంశాలు, పర్యవేక్షణ, పర్యావరణ రక్షణ, భద్రత కల్పించడం అనే అంశాలపై కార్యక్రమాలు చేయడం జరుగుతుందని తెలియజేశారు. అంతేకాకుండా పిల్లల పెరుగుదల పర్యవేక్షణ, పిల్లల మెదడు పెరుగుదల తెలుపుతూ పిల్లల యొక్క మొదటి వెయ్యి రోజుల ప్రాముఖ్యతను పిపిటి ప్రదర్శన ద్వారా వివరించారు. పిల్లకు పోషణ బి పడాయి బి అనే కార్యక్రమం ద్వారా పిల్లలకు ఆట పాటలతో కూడిన విద్యతో పాటు పౌష్టికాహారం అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ సంవత్సరం నుండి అంగన్వాడీ కేంద్రాలను పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలుగా ప్రభుత్వంచే గుర్తించబడ్డాయి. సమావేశానికి ముందు కలెక్టరేట్ నందు ఏర్పరిచిన ప్రత్యేకమైన పోషక ఆహార ప్రదర్శనను జిల్లా కలెక్టర్‌చే ప్రారంభించారు. జిల్లా అధికారులతో పాటు పోషకాహార ప్రదర్శనను వీక్షించారు. కలెక్టర్ బాల అమృతం చే తయారు చేయబడ్డ పోషక ఆహార పదార్థాల గురించి అడిగి తెలుసుకున్నారు. పోషణ మాస కార్యక్రమాల యొక్క పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్, అడిషనల్ కలెక్టర్లు రాంబాబు, గౌతంరెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ బి.నరేష్, సమస్త జిల్లా అధికారులు, సిడిపిఓలు ఐసిడిఎస్ సూపర్వైజర్లు పోషణ అభియాన్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ విస్తరణ పనులకు శ్రీకారం

మొదటి పేజీ తరువాయి...

రెండు నెలల క్రితం ప్రభుత్వ విప్ శృంగేరి పీఠంను సందర్శించి ఆలయ విస్తరణపై చర్చించినప్పుడు ఆలయ నమూనాతో రావాలని శృంగేరి పీఠాధిపతి తెలుపగా ప్రభుత్వ విప్ బృందం శృంగేరి పీఠం శ్రీశ్రీశ్రీ జగద్గురు భారతి వమాస్వాముల వారికి, పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి స్వామివారిని కలిసి వారికి ఆలయ విస్తరణ నమూనాలను చూపెట్టి వారి సూచనలు, సలహాలకు అనుగుణంగా ఆగమ శాస్త్రాన్ని అనుసరించి విస్తరణ చేపట్టడంకోసం ఆజ్ఞను కోరారు. శృంగేరి పీఠం శ్రీశ్రీశ్రీ జగద్గురు భారతి తీర్థ మహాస్వాముల వారు, పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి స్వామి వారు పలు సందేహాలకు తగు సూచనలు, సలహాలను ఇస్తూ, శుభమని తెలియజేస్తూ ఆలయ విస్తరణకు ముందుకు వెళ్లాలని మౌఖికంగా ఆదేశించారు. త్వరలోనే శ్రీశ్రీశ్రీ జగద్గురులు శ్రీ రాజరాజేశ్వర ఆలయాన్ని సందర్శించి, స్వామివారిని దర్శించుకొని ఆలయంలోని ఇతరత్ర అభివృద్ధి పనులకు అక్కడికక్కడే తగు సూచనలు, సలహాలు ఇస్తానని పేర్కొన్నారు.



శృంగేరి శ్రీశ్రీశ్రీ జగద్గురులు భారతి తీర్థ స్వామి వారిని శ్రీ రాజరాజేశ్వర వారి ఆలయానికి రావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.


## పారమితలో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం




**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ అల్గునూర్‌లోని పారమిత వరల్డ్ స్కూల్‌లో కాళోజీ జయంతి సందర్భంగా తెలంగాణ భాష దినోత్సవాన్ని విద్యార్థులంతా ఘనంగా జరుపుకున్నారు. ముందుగా పాఠశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు కాళోజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులంతా నృత్యాలతో, ఉపన్యాసాలతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో నృత్యాలతో, ఉపన్యాసాలతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో పలువురిని అలరించారు. అంతకుముందు రోజు నిర్వహించిన తెలంగాణ భాషా ప్రాముఖ్యత అనే అంశంపై వ్యాసరచన పోటీలలో భాగంగా గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీకర్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పారమిత పాఠశాల ఛైర్మన్ డాక్టర్ ఈ.ప్రసాదరావు విద్యార్థులందరికీ తెలంగాణ భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ వియుఎం ప్రసాద్, ప్రసూన, ప్రిన్సిపాల్ ఎం.శ్రీకర్, తెలుగు ఉపాధ్యాయులు గిరిమళం నాగరాజు, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రాపై విశ్వాసం పోతోంది

మొదటి పేజీ తరువాయి...



బీజేపీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. గత కొద్దిరోజులుగా హైడ్రా వ్యవహరిస్తున్న తీరును చూస్తుంటే విశ్వాసం పోతోందన్నారు. సామాన్యులను కూడా ఇబ్బంది పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను మొదట హైడ్రాకు సపోర్ట్ చేసిన అని, పెద్దలు అక్రమంగా కట్టుకున్న భవనాలను, విల్లాలను, ఫాంహౌజ్‌లను కూలిస్తే సమర్ధించిన అని, కానీ పొట్టకూటి కోసం వ్యాపారం చేసుకునే షాపులను, పేదల ఇండ్లను కూలుస్తున్నారని, ఇకపై ఊరుకునే ప్రసక్తే లేదని, హైడ్రా వ్యవహరిస్తున్న తీరు సరికాదని విమర్శించారు. ఎందుకీ హైడ్రామాలు, అక్రమ భవనాలకు, ఎఫ్ టీఎల్, బఫర్ జోన్లలో కడుతున్న ఇండ్లకు పర్మిషన్ ఎందుకు ఇచ్చారని, ఇప్పుడెందుకు కూలుస్తున్నారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. దేశం, సమాజం కోసం పనిచేసే ఏకైక పార్టీ బీజేపీ మాత్రమేనని, 18 కోట్ల సభ్యత్వ నమోదు చేసి ప్రపంచ రికార్డు సృష్టించిన పార్టీ బీజేపీ అని, ఈసారి మరో 10 కోట్ల మందిని సభ్యులుగా చేర్పాలని హైకమాండ్ నిర్ణయించిందని తెలిపారు. సభ్యత్వ నమోదులో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం అగ్రభాగాన ఉండాలని, అత్యధిక సభ్యత్వాన్ని నమోదు చేసిన పోలింగ్ బూత్ కమిటీలను సన్మానిస్తా అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలవాలంటే అత్యధికంగా బీజేపీ సభ్యులుగా చేర్పాల్సిన అవసరం ఉందన్నారు. బీఆర్ఎస్ అవుట్ డేటెడ్ పార్టీ అని, రాష్ట్ర ప్రజలంతా బీఆర్ఎస్‌కు నో ఎంట్రీ బోర్డు పెట్టేశారని, కేసీఆర్ ఎన్ని యాగాలు చేసినా ఉపయోగం లేదని, రాష్ట్రమంతా భారీ వర్షాలు వరదలతో అతలాకుతలమవుతుంటే కేసీఆర్ కనీసం ఎందుకు స్పందించడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో విరక్తి మొదలైందని, అతి తక్కువ కాలంలో ప్రజల నుండి వ్యతిరేకత ఎదుర్కొంటున్న పార్టీ కాంగ్రెస్ మాత్రమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్, జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, బీజేపీ లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు ఆంటోని రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షులు వకీల్ తల్లి అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట టిఎన్జీవో జిల్లా నాయకులు నరేందర్‌రెడ్డి,అడ్వకేట్ మహేందర్,పిన్ను, అధిల్,సికందర్,రఫే, మోసిన్,రెవెన్యూ డిపార్ట్మెంట్ ఉద్యోగులు,నాయకులు తదితరులు ఉన్నారు.అనంతరం జగిత్యాల పట్టణ పురానిపేట్‌కి చెందిన అమీర్ హుస్సేన్ తమ్ముడు జబి హుస్సేన్ ఇటీవల గుండెపోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట రిపోర్టర్ అదిల్,సికందర్,ఇర్షద్,పిన్ను అడ్వకేట్ మహేందర్,రఫే, మోసిన్,హబీబ్ తదితరులు ఉన్నారు.

# డబుల్ బెడ్‌రూం ఇండ్ల కోసం ధరఖాస్తు స్వీకరణలు ఈనెల 17 వరకు పొడిగింపు

**జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జిల్లా మున్సిపాలిటీ పరిధిలో నూకపల్లి డబుల్‌బెడ్ రూం ఇండ్లలో లబ్ధిదారులకు పంపిణీ చేయగా మిగిలిన ఇండ్లకు మీ సేవా ద్వారా ధరఖాస్తుల స్వీకరణ ఈనెల 9వ తేది ముగుస్తుందని,ఈ సందర్భంలో అప్లికేషన్లు స్వీకరించుటకు ఈనెల 17 వరకు పొడగించినట్లు జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.లబ్ధిదారులు కుల ధృవీకరణ,ఆదాయ సర్టిఫికేట్లు తెచ్చుకొనుటలో జాప్యం వలన అసలైన లబ్ధిదారులు నష్టపోకుండా ఉండటం కోసం అప్లికేషన్ల స్వీకరణను గడువు పెంచినట్లు పేర్కొన్నారు.గతంలో తెలిపిన విధంగా మీ సేవా కేంద్రం ద్వారా నూతన ఆర్జీదారులు దరఖాస్తు చేసుకొని, డాక్యుమెంట్లు లేని యెడల మీ సేవలో డాక్యుమెంట్లు స్వీకరించబడునని తెలిపారు. మీ సేవా కేంద్రంలో ఆర్జీదారులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆర్జీలు స్వీకరించవలెనని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# సామాజిక, రాజకీయ చైతన్యాన్ని తీసుకొచ్చిన కాళోజీ కృషి మరువలేనిది

**- పెద్దపల్లి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు జె.అరుణశ్రీ**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ప్రజల్లో సామాజిక, రాజకీయ చైతన్యాన్ని తీసుకొచ్చిన కాళోజీ కృషి మరువలేనిదని పెద్దపల్లి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు జె.అరుణశ్రీ అన్నారు. సోమవారం తెలంగాణ బాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలను కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, కాళోజీ నారాయణ రావు చిత్ర పటానికి అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్, జె.అరుణశ్రీ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ మాట్లాడుతూ సామాజిక సమస్యలపై నిర్మోహమాటంగా, నిక్కచ్చిగా స్పందించే వ్యక్తిత్వం కాళోజీదని అన్నారు. సత్యాగ్రహ మహోద్యమంలో పాల్గొని పిన్న వయస్సులోనే జైలు జీవితం గడిపారని తెలిపారు. విద్యార్థి దశ నుంచే నిజాం ప్రభుత్వం నిషేధాజ్ఞలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన



గొప్ప నాయకులు కాళోజీ అన్నారు.

# వెనుకబడిన కులాల అభివృద్ధి కోసం అన్ని రకాల కృషి చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

**- ఎంఎస్ఎంఈ అడిషనల్ డైరెక్టర్ దశరథం**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఆర్థికంగా వెనుకబడిన కులాల అభివృద్ధి కోసం అన్ని రకాల కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంఎస్ఎంఈ అడిషనల్ డైరెక్టర్ దశరథం అన్నారు. ప్రధాన మంత్రి విశ్వ కర్మ యోజన పథకంపై పెద్దపల్లిలోని అమర్ చంద్ కల్యాణ మండపంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వ కర్మ యోజన పథకానికి 18 కులాలకు చెందిన వారు అర్హులన్నారు. అనంతరం జిల్లా పరిశ్రమల అధికారి మధుసూదన చారి మాట్లాడుతూ ఈ పథకంలో మొదటి విడత రూపాయలు లక్ష, రెండో విడతలో 2లక్షలు చెల్లిస్తారని, అర్హులకు శిక్షణలో రోజుకు రూపాయలు 500 చొప్పున వృత్తి అందజేస్తారని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. పెద్దపల్లి డిస్ట్రిక్ట్ ఎంఎస్ఎంఈ ఎన్జీవో తాజ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కుల వృత్తి వారు ఐదు రోజుల ట్రెనింగ్ తప్పకుండా తీసుకొని వాళ్ళ భవిష్యత్‌ను బంగారు బాటగా తీర్చిదిద్దుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బొడ్డుపల్లి శ్రీనివాస్,మున్సిపల్ కౌన్సెలర్ బూతగడ్డ సంపత్, తాడూరి శ్రీమాన్, బీమోజు సురేందర్, బొడ్డుపల్లి జగదీష్, బొడ్డుపల్లి అశోక్, పవన్, దేవరకొండ రాజు, గుడికందుల శ్రీనివాస్ తదితరులున్నారు.

# టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో కాళోజీ నారాయణరావు జయంతి

ములుగు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :

శ్రీకాళోజీ నారాయణ రావు జయంతిని పురస్కరించుకొని టీఎన్జీవోస్ యునియన్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలు రాజు ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాళోజీ నారాయణ రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన గురించి, తెలంగాణ రాష్ట్రానికి చేసిన సేవలను వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ ములుగు జిల్లా సెక్రటరీ మేడి చైతన్య, నాయకులు యుగెందర్ రెడ్డి, స్నేహ, రాంగోపాల్, అనిల్, సునిల్, మేఘన తదితరులున్నారు.



## నేరాలు-దారుణాలు

# తీవ్ర జ్వరంతో బాలుడు మృతి

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురి మండల కేంద్రంలో తమ తల్లిదండ్రులతో కలిసి నివాసం ఉంటున్న గజ్జల రాంచరణ్ గత మూడు రోజుల నుండి తీవ్ర జ్వరంతో బాధపడుతూ కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు.మృతుని బంధువులు తెలిపిన ప్రకారం వివరాలు ఉన్నాయి.హనుమాన్ వాడలో నివాసముంటున్న గజ్జల గంగాధర్,నాగరాణి కుమారుడు రామ్‌చరణ్ (10) గత 3 రోజుల క్రితం జ్వరంతో అస్వస్థతకు గురయ్యాడు.తల్లిదండ్రులు స్థానికంగా ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చూపించగా జ్వరం తగ్గకపోవడంతో కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిని తీసుకెళ్లారు.ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు.

# తిరుపతిని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణానికి చెందిన నాయకులు కొత్తకొండ తిరుపతి అనారోగ్యంతో బాధపడుతూ జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉండగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట ఆర్ఎంవో డా.మహేష్,కౌన్సిలర్ కప్పల శ్రీకాంత్,మహేష్,తదితరులు ఉన్నారు.

# బాయిల్డ్ రైస్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వవద్దు

**- జిల్లా కలెక్టర్,గొల్లపల్లి ఎంపిడివోకు గ్రామస్తుల వినతి**

గొల్లపల్లి,ప్రభాతవార్త :



బాయిల్డ్ రైస్‌మిల్ నిర్మాణం వల్ల గ్రామంలోని వాతావరణం కాలుష్యం అవుతుందని అనుమతులు ఇవ్వవద్దని కోరుతూ గొల్లపల్లి మండలంలోని వెంగళాపూర్ రైతులు,గ్రామస్తులు సోమవారం జిల్లా కలెక్టర్,గొల్లపల్లి ఎంపిడివోలకు వేరువేరు వినతిపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో రైస్‌మిల్ నిర్మాణం వల్ల రైతులకు,గ్రామస్తులకు ఎలాంటి ఉపయోగం లేదని అనుమతులు ఇవ్వవద్దన్నారు.ఈ కార్యక్రమంలో ఇసుగంటి గంగన్న,రేగుంట అంజయ్య,వనపర్తి పెద్దిరాజం,దాసరి నాగేష్,దెక్క రాజనర్సు,రైతులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మోసం చేసిన ఇద్దరిపై కేసు నమోదు

చందుర్తి, ప్రభాతవార్త.

జర్నలిస్ట్ ఐడి, అక్రిడేషన్ కార్డులతో జర్నలిస్టుల కోటలో ఇల్లు మంజూరీ చేయిస్తానని డబ్బులు తీసుకొని, అడిగినందుకు కులం పేరుతో దూషించిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు. సిఐ కథనం ప్రకారం చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన దొండి చంద్రయ్యకు ఇదే గ్రామానికి చెందిన పీసరి శ్రీనివాస్ అనే వ్యక్తి వేములవాడ అర్బన్ మండలం చింతలఠాణా ఆర్అండ్ఆర్ కాలనీకి చెందిన చొక్కాల వనజను పరిచయం చేశారు. చొక్కాల వనజ అనే మహిళ శుభోదయ కమ్యూనికేషన్ నందు కరస్పాండెంట్ రిపోర్టర్‌గా పని చేస్తుందని, జిల్లాలో ఆమె ఏమి చెబితే అది అవుతుందని 2019లో వనజను పీసరి శ్రీనివాస్ తమకు పరిచయం చేశాడని దొండి చంద్రయ్య ఫిర్యాదు చేశారు. అంతేగాకుండా రిపోర్టర్‌తోపాటు ప్రభుత్వం నుంచి వచ్చే బెనిఫిట్స్, ఫ్లాట్ ఇప్పిస్తానని చెప్పి తమ వద్ద నుంచి ఫోన్ పే, చెక్కుల ద్వారా 16 లక్షలు తీసుకున్నదని ఫిర్యాదులో పేర్కొన్నాడని తెలిపారు. అంతేగాకుండా రామన్నపేట గ్రామానికి చెందిన ఆది మల్లయ్య వ్యక్తికి పోరంపోగు స్థలానికి పట్టా ఇప్పిస్తానంటూ మధ్యవర్తిగా ఉండి డబ్బులు రూ.10లక్షలు ఇప్పించావని తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

# వినాయక మండపాలను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని పలు వినాయక మండపాలను జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గణేష్ విగ్రహాలను పరిశీలించి, వినాయక నిర్వాహకులకు పలు సూచనలిచ్చారు. వినాయక మండపాల వద్ద రాత్రిపూట కనీసం ఇద్దరి నుండి నలుగురు వ్యక్తులు పడుకోవాలని, సోలర్ సీసీటీవీలు ఏర్పాటు చేసుకోవాలని, విద్యుత్, అగ్నికి సంబంధించిన తగు సూచనలు, జాగ్రత్తలు వివరించారు. ఎస్పీ వెంట సీఐ సురేష్, ఎస్సైలు శ్రీకాంత్, శ్వేత, సిబ్బంది పాల్గొన్నారు.



# డబుల్ బెడ్ రూమ్ పనులు పూర్తి చేసి పేదలకు అందేలా చేస్తా

- రైతులు అధైర్య పడవద్దు... రుణమాఫీకి ప్రభుత్వం చర్యలు
- గ్రామాల అభివృద్ధికి రోడ్డు మంజూరు
- ఎమ్మెల్యే విజయ రమణా రావు

ఓదెల, ప్రభాత వార్త:

డబుల్ బెడ్ రూమ్ పనులు పూర్తి చేసి పేదలకు త్వరగా అందేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే విజయ రమణా రావు పేర్కొన్నారు. ఓదెల మండల కేంద్రంలో గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సోమవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు పరిశీలించారు. అదే విధంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు మౌళిక వసతులు, సిసి రోడ్లు, త్రాగునీరు, డ్రైనేజీ, పవర్ సప్లై, సెప్టిక్ ట్యాంక్ నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఓదెల నుండి పెద్దపల్లి డబుల్ రోడ్డు నిర్మాణంలో భాగంగా కొలనూర్ గ్రామంలో సుమారు ఒక కిలోమీటర్ రోడ్ మంజూరు చేసి ఆ రోడ్డు నిర్మాణం కోసం గ్రామస్థుల అభిప్రాయం ప్రకారం రోడ్డు వెడల్పుతో పాటు డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని, రోడ్డు నిర్మాణం కోసం కాంట్రాక్టర్లు, సంబంధిత శాఖ అధికారులతో గ్రామస్థులతో కలిసి పర్యవేక్షించారు. అదే విధంగా ఓదెల రైతు వేదికను సందర్శించి రైతు రుణమాఫీ కానీ రేషన్ కార్డు లేని వారికోసం ఏర్పాటు చేసిన సెంటర్ ను వ్యవసాయ మండల అధికారి బి. భాస్కర్ తో కలిసి పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.... ప్రజల మౌళిక వసతులు కోసం గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా నూతన రోడ్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను త్వరగా పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అదే విధంగా రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇండ్లు తీసుకువచ్చి ప్రతి



నిరుపేదలకు ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అది రేవంత్ రెడ్డి కళ అని అన్నారు. అలాగే మోడల్ స్కూల్ నుండి కెనాల్ వరకు సిసి రోడ్డు నిర్మాణం చేయాలని పలువురి కోరిక మేరకు తప్పకుండా విద్యార్థుల సౌకర్యం కోసం సిసి రోడ్డు నిర్మాణం పనులను త్వరలో పూర్తి చేస్తామని అన్నారు. అదే విధంగా రుణమాఫీ కానీ రైతులు అధైర్య పడవద్దని అర్హులైన రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ అందించే విధంగా అన్ని చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి, ప్రత్యేక అధికారి షబ్బీర్, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, సింగిల్ విండో మాజీ చైర్మన్ గోపు నారాయణ రెడ్డి, మాజీ ఎంపిటిసి బోడకుంట చిన్నస్వామి, చీకట్ల మొండయ్య, మాజీ ఎంపిటిసి బోడకుంట శంకర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, బైరి రవి గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ చింతం కుమార్ స్వామి, గట్టు యాదవ్, గడిగొప్పుల సంతోష్ తో పాటు నాగపురి రవి, తీర్థాల వీరయ్య, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త



స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ కారుడు కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. మున్సిపల్ కమీషనర్ బట్టు తిరుపతి ఆయన చిత్రపటానికి పూలమాలుల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టుక, చావులు కాకుండా బతుకంతా తెలంగాణకిచ్చిన మహానీయుడు, వైతాళికుడు కాళోజీ అని కొనియాడారు. నిజాం దమననీతికి, నిరంకుశత్వానికి, అరాచక పాలనకి వ్యతిరేకంగా కలమెత్తాడని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఐక్యవేదిక పోస్టర్ ఆవిష్కరణ

మేడిపల్లి, ప్రభాతవార్త



కరీంనగర్ జిల్లా కేంద్రంలో మంగళవారం ఛలో కరీంనగర్ జిల్లా మాదిగల ఐక్యవేదిక సదస్సు పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీఎవైఎస్ మండలాధ్యక్షుడు బంగారు దీపక్, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చిలివేరి వెంకటేష్‌లు మ మాట్లాడుతూ మండల కేంద్రంతో పాటూ మండలంలోని ప్రతి గ్రామంలోని వారు వర్గీకరణ కోసం ఇన్ని సంవత్సరాలుగా పోరాటం చేసి అమరులను తలుచుకుంటూ ధన్యవాదాలు తెలుపుతూ జిల్లా మాదిగల ఐక్యవేదిక సదస్సును విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రేమ్‌సాగర్, శంకర్, స్వామి, నర్సయ్య, రాజేందర్, శేఖర్, తిరుపతి, ప్రవీణ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి

కథలాపూర్, ప్రభాతవార్త

రాబోయే పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో విద్యార్థులు మంచి ఫలితాలతో జీపీఏ సాధించాలని జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి కె.మహేష్ అన్నారు. మండలంలోని సిరికొండ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో జరుగుతున్న స్వచ్ఛ పక్వాడలో భాగంగా చేతులను శుభ్రపరుచుకునే కార్యక్రమంపై విద్యార్థులకు వివరించారు. స్థానిక మండల ప్రాథమిక పాఠశాల సందర్శించి విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులంతా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లోకిని శ్రీనివాస్, వసంత, ఉపాధ్యాయులు విష్ణు, వనతడుపుల రవికుమార్, చంద్రశేఖర్‌రావులు పాల్గొన్నారు. .




## హెచ్ఐవీ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన

కోరుట్ల, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆదేశాల మేరకు పట్టణంలోని అరుణోదయ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు హెచ్ఐవీ, ఎయిడ్స్ వ్యాధిపై ఐసీటీసీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీటీసీ కౌన్సిలర్ మల్లికార్జున్ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి మండల, జిల్లా, రాష్ట్రంలోని ప్రతి ఒక్క పౌరులు ఎయిడ్స్ పట్ల పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎయిడ్స్‌పై అపోహలు తొలగిపోవాలని, వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపకూడదన్నారు. ఎయిడ్స్‌పై రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ప్రచారంలో భాగంగానే గ్రామ స్థాయి నుండి రాష్ట్ర నలుమూలల వరకు ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండేందుకు పోస్టర్ల ద్వారా వివరిస్తున్నామన్నారు. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా ఎయిడ్స్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పోతని నవీన్, అధ్యాపకులు హరికృష్ణ, ల్యాబ్ టెక్నీషియన్ ఎండి.సాజిద్ అలీ, ఎస్ఎస్‌కే మేనేజర్ సంతోష్, సిబ్బంది నాగరాజు, రమ్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ టోర్నమెంట్

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వాలీబాల్ ఇన్విటేషన్ టోర్నమెంట్ స్వర్గీయ శశిధర్ ఏఆర్‌డీఎస్పీ స్మారక మెన్, ఉమెన్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో బాలుర విభాగంలో ఎస్ఆర్ఆర్ కరీంనగర్ జట్టు, కోరుట్ల జట్టు తలపడగా కోరుట్ల జట్టు విజయం సాధించింది. బాలికల విభాగంలో చింతకుంట టీం, కరీంనగర్ టీంలు తలపడగా చింతకుంట టీం విజయం సాధించింది. ఈ టోర్నమెంట్‌ను సీఐ సురేష్ బాబు ప్రారంభించగా, ఫైనల్ చేరుకున్న జట్లకు డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు కరచలనం చేశారు. విజయం సాధించిన జట్లను సీఐ సురేష్‌బాబు, ఎస్సై శ్రీకాంత్‌లు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ కమిటీ సభ్యులు ఎంఏ.బారీ, వి.గంగాధర్, సిహెచ్. లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజెన్ల ఆధ్వర్యంలో కాళోజి జయంతి వేడుకలు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

తెలంగాణ యాసలో సామాజిక రచనలు చేస్తూ,తెలంగాణ ప్రజలను ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి మేల్కొల్పిన గొప్ప ప్రజాకవి కాళోజి నారాయణరావు అని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ అన్నారు.సోమవారం అసోసియేషన్ జిల్లా కార్యాలయంలో కాళోజీ 110వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా ప్రదాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెల్ముల ప్రకాష్‌రావు,పిసి హన్మంత్‌రెడ్డి,ఎండి యాకూబ్,సతీష్‌రాజ్,సింగం గంగాధర్,సత్యనారాయణ, విఠల్,కరుణ, విజయలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు

**భీమారం,ప్రభాతవార్త :**

భీమారం మండలం కమ్మరిపేట గ్రామంలో పటేల్స్ యూత్ మున్నూరుకాపు సంఘం వారి ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రోత్సవ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో తెలంగాణ గల్ఫ్ కాంగ్రెస్ అధ్యక్షులు,భీమారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి,మేడిపల్లి మండల కాంగ్రెస్ అద్యక్షులు రమేష్‌రెడ్డి కలిసి పాల్గొన్నారు.వినాయకుడికి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని తర్వాత స్థానిక పటేల్స్ యూత్ సభ్యులతో కలిసి అన్నదాన వితరణ కార్యక్రమంలో పాలు పంచుకున్నారు.అనంతరం సింగిరెడ్డి నరేష్‌రెడ్డి పటేల్స్ యూత్ సభ్యులతో మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని అలాగే నిమజ్జనం విషయంలో జాగ్రత్త వహించాలని యువకులని కోరారు.ఈ కార్యక్రమంలో మండల,గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు



స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ ఎన్నికలు ఏకగ్రీవం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

జిల్లా అధ్యక్షునిగా భాజోజి శ్రీనివాస్ ఉపాధ్యాక్షులుగా చౌడారపు రాంప్రసాద్,పాత శ్రీనివాస్,అడవాళ రవి,పుప్పాల నాగన్న,బందరు కంటి శ్రీనివాస్,గుంటుక సురేష్,ప్రవీణ్ ప్రధాన కార్యదర్శిగా బడే శ్రీనివాస్,కోశాధికారిగా లకుమల్ల సత్తయ్య,కార్యదర్శులుగా దీకొండ రవి,గన్నారపు నరసింహమూర్తి,గుగ్గిళ్ల నర్సయ్య,దాసరి జయంత్,అరకాల శ్రీనివాస్,ముద్దసాని కరుణాకర్,గౌరవ అధ్యక్షులు మార్గం రాజేంద్రప్రసాద్ భాస రాములు,ఆకుల లక్ష్మి నర్సయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర పరిశీలములు గడిపల్లి నర్సయ్య తెలిపారు.సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాలలో జరిగిన సమావేశంలో ఈ కమిటీని ఎనుకున్నట్లు తెలిపారు.ఈ కమిటీ రెండు సంవత్సరాలు కాలం పనిచేస్తుందని తెలిపారు.





## వేద విద్యా సామ్రాట్ అవార్డు గ్రహీతకు సన్మానం

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**



గొల్లపల్లి మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన తిప్పర్తి సత్యాచార్యులును పలువురు సన్మానం చేశారు.కాల్వ శ్రీరాంపూర్ వేద పాఠశాలలో ఎంతో మంది విద్యార్థులకు వేదం,స్మార్థ,జ్యోతిష్యం,నేర్పిస్తూ చేస్తున్న కృషికి గాను వారికి ఆంధ్రప్రదేశ్ తెలుగు సంస్కృతి సాహితీ సంస్థ వారు వేద విద్యా సామ్రాట్ బిరుదు ప్రధానం చేయగా వారిని శ్రీరాములపల్లి,దమ్మన్నపేట,లక్ష్మీపూర్ గ్రామాలకు చెందిన నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురోహిత రంగంలో రాష్ట్రస్థాయిలో ఎదిగి ఈ అవార్డు అందుకోవడం మండలానికి గర్వ కారణం అన్నారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీపూర్ మాజీ సర్పంచ్ దావు మల్లక్క సత్తయ్య,మాజీ ఉపసర్పంచ్ గుడ్ల నర్సయ్య,దమ్మన్నపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మామిడిపల్లి రమేష్,నాయకులు రాజేంధర్,తిరుపతి,జానారెడ్డి,రాజిరెడ్డి,వెంగళాపూర్ మాజీ సర్పంచ్ బలభక్తుల అనితకిషన్,శ్రీరాములపల్లి విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు గొల్లపల్లి నాగరాజు,శ్రీకోటి రఘుపతి,సత్యనారాయణ, వరకుమార్,దక్షిణామూర్తి,మహేంధర్ పాల్గొన్నారు.

## భూగర్భ జలాలు పెరుగుదల

**జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :**



జగిత్యాల మండలంలోని చుట్టుప్రక్క గ్రామాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో భూగర్భ జలమట్టం పెంపునకు ఎంతగానో ఉపయోగపడ్డాయి.ఈ వానాకాలంలో ఇప్పటి వరకు సాధారణం కన్నా అధిక శాతం వర్షం పడటంతో భూగర్భ జలమట్టం పైకి వచ్చాయి.జూలై నెలలో 3.96 మీటర్ల లోతులో భూగర్భ జలాలుండగా ఆగస్టు నెలాఖారున 2.68 మీటర్లుగా నమోదయ్యాయి.దీంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.కాగా వేల ఎకరాల్లో రైతులు అన్ని రకాల పంటలను సాగు చేశారు.భూగర్భ జలాలు పెరగడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## బలరాముడు విగ్రహావిష్కరణ

**మల్లాపూర్, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త :**



సోమవారం మల్లాపూర్ మండలంలో భారతీయ కిసాన్ సంఘ ఆధ్వర్యంలో రైతు వేదిక వద్ద బలరామ జయంతి పురస్కరించుకొని అఖిల భారత రైతుదినోత్సవం సందర్భంగా మల్లాపూర్ మండల కేంద్రంలో బలరామ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి విచ్చేసినటువంటి పెద్దలు భారతీయ కిసాన్ సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఏవి రంగారావు గారు, రాష్ట్ర రైతు సంఘటన ప్రముఖ దోనూరి రాము గారు మరియు అఖిల భారత విద్యుత్ కార్యదర్శి ముదిగొండ శ్రీధర్ రెడ్డి గారు మరియు మాజీ రాష్ట్ర అధ్యక్షులు పర్యాద అంజి రెడ్డి గారు, అఖిల భారత జల విభాగం విజయభాస్కర్‌రావు గారు, వ్యవసాయ పాలనాధికారి లావణ్య మేడం గారు, ఇంకెవరు మనకు జాగృతి ప్రముఖ అప్పల ప్రసాద్‌జి గారు, జగిత్యాల జిల్లా అధ్యక్షులు రావుల లింగారెడ్డి గారు, కాసారం భూమి రాజేందర్ గారు, ఉపాధ్యక్షులు ముదిగొండ రామ్‌రెడ్డిగారు, కార్యదర్శి ఇప్ప రాజేందర్ గారు, మల్లాపూర్ మండల అధ్యక్షులు కళ్లెం మైపాల్ రెడ్డి, మురపు గంగ రాజం అన్ని పార్టీల నాయకులు పార్టీలకు అతీతంగా పార్టీలు వేరైనా రైతులంతా ఒక్కటే నినాదంతో ఈ రోజు బలరామ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం జరుపుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ఈలాల జలపతి రెడ్డి, జడ్పిటిసి సంధిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ముద్దం, సత్యనారాయణ గౌడ్, ఆదిరెడ్డి లింగస్వామి, డబ్బా రాజారాం, శ్రీనివాస్, బండారి రమేష్, నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాళోజికి ఘన నివాళి

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**

ప్రజాకవి తెలంగాణ ఉద్యమస్ఫూర్తి కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా సోమవారం కళాశ్రీ సాహితి వేదిక జగిత్యాల అధినేత గుండేటి రాజు ఆధ్వర్యంలో కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.పలువురు కవులు,కవయిత్రులు ఆయన సాహిత్యాన్ని మననం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశ్రీ గుండేటి రాజు,డాక్టర్ శ్యామ్‌సుందర్,ఓదెల గంగాధర్,లక్కారాజు శ్రీలక్ష్మి,ములస్తం లావణ్య,కల్లపల్లి సరళ,రుద్రంగి కమల తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో పోషణమాసం

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**



పోషణమాసం సందర్భంగా గొల్లపల్లి మండలంలోని రాఘవపట్నం అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు గర్భిణీ స్త్రీలు బాలింతలు తీసుకోవాల్సిన ఆహార నియమాల గూర్చి వివరించారు.స్థానికంగా లభించే పాలు,ఆకు కూరలు,చిరు దాన్యాలు తీసుకోవాలని అన్నారు.అంగన్వాడీ టీచర్స్‌ను వి.రమాదేవి,ఎస్.రమాదేవి ,ఎ.స్వప్న,పి.జలజ,పిల్లలు తల్లులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో కాళోజి జయంతి వేడుకలు

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**



కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా గొల్లపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ మాండలిక బాషా దినోత్సవాన్ని నిర్వహించారు.ప్రిన్సిపల్,వైస్ ప్రిన్సిపల్, ఉపాద్యాయుని,ఉపాద్యాయులు కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా విద్యార్థిని,విద్యార్థులకు ఉపన్యాస,వ్యాస రచన,పద్య పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపల్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతానికి ఆయన చేసిన సేవలను గుర్తుచేశారు.తెలంగాణ ఆస్తిత్వం కోసం జీవితాన్ని అర్పించిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని అన్నారు.

## తెలంగాణ యాసకు గౌరవాన్ని తెచ్చింది కాళోజి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**



ఆంధ్ర నాయకుల అవహేళనలకు గురవుతున్న తెలంగాణ యాసకు కాళోజి నారాయణరావు గౌరవాన్ని తీసుకువచ్చారని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొట్టాల తిరుపతిరెడ్డి అన్నారు.ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకొని సోమవారం కళాశాలలో పురస్కరించుకొని సోమవారం కళాశాలలో తెలంగాణ భాష దినోత్సవాన్ని నిర్వహించారు.కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.తొలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆయన అందించిన సేవలను కొనియాడారు.కార్యక్రమంలో అద్యాపకులు సునీత,శ్రీలత,శిల్ప,మాధవి,సుమేరా,జగన్,మజీద్,ఇప్తికార్,స్వరూప,ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల నియోజకవర్గం బిజెపి కన్వీనర్‌గా రాఘవరెడ్డి

**మెట్‌పల్లి అర్బన్, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త :**

బిజెపి కార్యాలయంలో బీజేవైఎం కోరుట్ల నియోజకవర్గం కన్వీనర్‌గా పన్నాల రాఘవరెడ్డి గారిని నియమించడం జరిగింది. భారతీయ జనతా పార్టీ యువమోర్చా కోరుట్ల నియోజకవర్గం కన్వీనర్ మెట్టుపల్లి పట్టణానికి చెందిన పన్నాల రాఘవరెడ్డి గారికి నియామక పత్రాన్ని బిజెపి కోరుట్ల నియోజకవర్గ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్ అందించారు. తనకు ఈ బాధ్యతలు ఇచ్చిన గౌరవ ఎంపి ధర్మపురి అరవింద్‌కు, జిల్లా అధ్యక్షులుకు పట్టణ అధ్యక్షులు కోరుట్ల నియోజకవర్గం కన్వీనర్, జిల్లా ప్రధాన కార్యదర్శి, జిల్లా అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతున్నాని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి డాక్టర్ యాదగిరి బాబు, కోరుట్ల అసెంబ్లి కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, బిజెపి పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్, జిల్లా అధికార ప్రతినిధి వడ్డేపల్లి శ్రీనివాస్, ధోనికెల



నవీన్, నరేందర్ రెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గణనాథునికి ఘనంగా అభిషేకాలు

**మెట్‌పల్లి టౌన్, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త :**



మెట్పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరుపబడుతున్న వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఈ రోజు వినాయకుడికి గద్నాభిషేకం, పెరుగు అభిషేకం మరియు సువర్ణ పుష్పార్చన, పంచామృత అభిషేకం మొదలగు కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మైలారపు లింబాద్రి గారు, మెట్పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు గారు. అక్కినపల్లి సందీప్, చితిమిల్లి సిహెచ్ శ్రీనివాస్, మహిళా సంఘం అధ్యక్షురాలు పుల్లూరి మధుమిత, కంభంపాటి మనీష్, మంచాల రాజేష్ పాల్గొని పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్మి రవి, కొత్త నవీన్, దొంతుల లక్ష్మీనారాయణ, కోట కిరణ్, చాడ సురేష్, సందీప్, అరుణ్, చాడ చందు, శంకర్, లక్ష్మీనరసయ్య, బండారి గోపి, లక్ష్మీపతి, ఎలగందుల సంతోష్ పాల్గొన్నారు.

## జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి ఇంచార్జీ సూపరిండెంట్ గా శ్రీకాంత్ రెడ్డి

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి ఇంచార్జీ సూపరిండెంట్ గా డాక్టర్ పారిపల్లి శ్రీకాంత్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. శ్రీకాంత్ రెడ్డి ప్రస్తుతం హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో సర్జన్ గా పనిచే స్తున్నారు. హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలోని ప్రజలందరికి డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి సూపరిచితుడు. సోమవారం బాధ్యతలు స్వీకరించిన అనంతరం డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ... జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జమ్మికుంట ప్రభుత్వ హస్పటల్ సూపరిండెంట్ గా బాధ్యతలు తీసుకోవడం జరిగిందని, ఇక నుండి జమ్మికుంట ప్రభుత్వ హస్పటల్ లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా కార్యచరణ రూపొందించుకోని సేవలందిస్తానని ఆయన తెలిపారు.

## ఘనంగా కాళోజీ 100వ జయంతి

**శంకరపట్నం, ప్రభాత వార్త:**

శంకరపట్నం మండలం మొలంగూర్ తాడికల్, కేశవపట్నం తో పాటు వివిధ గ్రామాల ప్రభుత్వ పాఠశాలలో సోమవార కాళోజీ నారాయణ రావు 100వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మొలంగూర్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీరజ మాట్లాడుతూ.... తెలంగాణ భాష దినోత్సవం తెలంగాణ రాష్ట్రం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 9న ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నదని, కాళోజీ రాసిన రచనలు, చేసిన సేవల గురించి ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పశువైద్య శిభిరం

**మెట్‌పల్లి, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త :**

మెట్‌పల్లి మండలంలోని చౌలమద్ది గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు సోమవారం ఉచితంగా పారుడు రోగం (పిపిఆర్) వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందని మండల పశువైద్య అధికారిణి డాక్టర్ మనీషా పటేల్ తెలిపారు. టీకాల కార్యక్రమంని అసిస్టెంట్ డైరెక్టర్, డాక్టర్ జి. బక్కయ్య సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ 4 నెలలు పై బడిన అన్ని గొర్రెలు మేకలకు పిపిఆర్ నివారణ వేయించాలని, ఈ టీకా వేయించిన జీవాలకు మూడు సంవత్సరాల వరకు వ్యాధి నిరోధక శక్తి కలిగి ఉంటుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది రమ, రమణయ్య, చిరంజన్, గొర్ల కాపర్లు పాల్గొన్నారు.

## మండల కార్యాలయంలో కాళోజీ జయంతి వేడుకలు

**కమలాపూర్, ప్రభాత వార్త:**



ప్రముఖ తెలంగాణ కవి, ఉద్యమకారుడు కాళోజీ నారాయణ రావు జయంతిని కమలాపూర్ మండల కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు తెలంగాణ ఉద్యమానికి కృషి చేసిన కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. గుండె బాబు తన ప్రసంగంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటంలో కాళోజీ యొక్క ముఖ్యమైన పాత్రను, ఈ ప్రాంత భాష, సంస్కృతి, సాహిత్యాన్ని ప్రోత్సహించడానికి ఆయన చేసిన అవిశ్రాంత కృషి ని ఎత్తి చూపారు. తెలంగాణ తరాలకు స్ఫూర్తిగా నిలిచిన కాళోజీ కవిత్వం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి సిహెచ్ రవి, కార్యాలయ సిబ్బంది, ఉపాధీ హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**

జగిత్యాల జిల్లా రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు, తహశీల్దార్ వకీల్ తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. వకీల్ కుటుంబ సభ్యులను జగిత్యాల ఎమె ్మల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పరామరి ్శంచి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట టీఎన్‌జీఓ నాయకులు నరేందర్‌రెడ్డి, అడ్వకేట్ మహేందర్, పిన్ను, అధిల్, సికందర్, రఫీ, మోసిన్, రెవెన్యూ ఉద్యోగులు, నాయకులున్నారు.



# మెట్‌పల్లి వార్త



**ఇబ్రహీంపట్నం, మల్లాపూర్**

## టిపిసిసి అధ్యక్షుడికి సన్మానం

**మెట్‌పల్లి అర్బన్, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త :**



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన భూమా మహేష్ కుమార్ గౌడ్‌కు టిపిసిసి డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజీత్‌రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వాకిటి సత్యం రెడ్డి, కూన గోవర్ధన్, రుత్త నారాయణ, కొమ్ముల చిన్నారెడ్డి, అందే మారుతి, గణేష్ గౌడ్, మహేష్, మురళి, శ్రీకాంత్, గిరిధర్, మొగిలి రాజేందర్, మహబూబ్ గంగాధర్, జాఫర్ శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని మహేష్ గౌడ్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.

## కాళోజి బాటన నడుద్దాం

**మెట్‌పల్లి టౌన్, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త :**



మెట్‌పల్లి న్యాయవాదుల సంఘం ఆద్వర్యంలో కాళోజి నారాయణరావు గారి జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. కాళోజి నారాయణరావు గారు అన్యాయాన్ని ఎదిరించిన వాళ్లే ఆరాధ్యులు అని మరియు తెలంగాణ భాష సంస్కృతిని కాపాడటంలో ప్రముఖ పాత్ర వహించినాడని కొనియాడారు. తెలంగాణ రావడానికి స్ఫూర్తి ప్రధాతగా కాళోజి జీవితం ఎంతో మందిని ప్రభావితం చేసినారని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, ఉపాధ్యాక్షుడు రాంబాబు, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, న్యాయవాదులు తుల రాజేందర్, వెంకట నరసయ్య, ఓజ్జల శ్రీనివాస్, వెంకటస్వామి, జగన్, శేఖర్, రమేష్, నర్సయ్య, సత్యం, సుధాకర్, గంగాధర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**



బోయినిపల్లి మండల కేంద్రంలో కవి కాళోజీ నారాయణ రావు సేవలు మరువలేనివని ఎంపిడివో భీమ జయశీల పేర్కొన్నారు. కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకల సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమీకృత సముదాయంలో సోమవారం కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జి. రవీందర్ పర్యవేక్షకులు, ఏపివో సబిత, జి. సురేష్ కుమార్ సీనియర్, జి. శ్రీనివాస్ జూనియర్, జి. వంశీకృష్ణారెడ్డి టైపిస్ట్, మండల ప్రజాపరిషత్ కంప్యూటర్ ఆపరేటర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఏనుగు మనోహర్ రెడ్డి

రుద్రంగి, ప్రభాతవార్త.



రుద్రంగి మండల కేంద్రంలో పలువురు బాధిత కుటుంబాలను వేములవాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులతో సోమవారం పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన గడ్డం రాజం, అన్నవేణి స్వామి, ఎర్రం లక్ష్మి దేవమ్మ, నోముల రవి, లక్ష్మి, మంచే శారద, బిళ్లవేణి లక్ష్మి నర్సవ్వ, దుంపేట బక్కన్నలు ఇటీవల అనారోగ్యంతో మరణించగా, వారి కుటుంబాలను, గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు పూదరి శ్రీనివాస్ తండ్రి గాయపడగా వారిని నాయకులతో కలిసి వేములవాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులతో కలిసి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అన్నవేణి స్వామి కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు దయ్యాల కమలాకర్, నాయకులు గంగం మహేష్, మంచె రాజేశం, మాడిశెట్టి ఆనందం, కంటె రెడ్డి, శ్యాం సుందర్, చెప్యాల గణేష్, దుబ్బ రవి, ఉప్పులూటి గణేష్, సతీష్, నర్సింగ , కోడగంటి శ్యాం, బోయిని చంద్రయ్య, సింగారపు గంగారెడ్డి, పెద్దులు, మహేష్‌తోపాటు తదితరులున్నారు.

# హైమాస్ లైట్స్‌ను ప్రారంభించిన కాంగ్రెస్ నేతలు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలం రామన్నపల్లె గ్రామంలో రెండు హైమాస్ లైట్స్‌ను ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు తిరుపతి మాట్లాడుతూ ఎస్‌డిఎఫ్ ఫండ్స్ ద్వారా రూ. 2లక్షలతో మంజూరైన రెండు హైమాస్ లైట్లను ప్రారంభించడం జరిగిందని అన్నారు. పల్లెల సమగ్రాభివృద్ధికి సిఎం రేవంత్ రెడ్డి అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పట్టణాలకు ధీటుగా పల్లెల రూపు రేఖలు మారుతాయని అన్నారు. మా గ్రామానికి నాలుగు హైమాస్‌లైట్లు మంజూరు అవడం పట్ల సిఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీలకు నాయకులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ సత్తు శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఆత్మకూరు నాగరాజు, బూత్ అధ్యక్షులు గాదం తిరుపతి, నక్క సురేష్, మందాటి రమష్, నక్క రవి, తక్కల వేగం, కోయడ రవి, గొౖరె రాజు, ఎల్లయ్య తదితరులున్నారు.

# ఘనంగా కళోజి జయంతి వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త ః



పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కాళోజి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం కళోజి జయంతి సందర్భంగా చిత్రపటానికి మున్సిపల్ చైర్‌న్ జిందం కళ,మున్సిపల్ కమిషనర్ మీర్జా ఫసహాత్ అలీ బెగ్ పూల మాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించాంఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ నిజాం కాలంలో రజకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసి జైలు శిక్ష అనుభవించారు. తెలంగాణ జరుగుతున్న అన్యాయాన్నికి తోలి మలి దశ ఉద్యమంలో పాల్గొని తన కవితల ద్వారా ఎంతో మందికి మార్గదర్శకుడు అయినాడు అని అన్నారు. కాళోజి సేవలను గుర్తించి భారత ప్రభుత్వం పద్మవిభూషన్ అవార్డును అందజేసి సత్కరించారు.తెలంగాణ ఏర్పటు అయిన తర్వాత ప్రభుత్వ మెడికల్ యూనివర్సిటి కాళోజి నారయణ పేరు పెట్టి అయన పుట్టిన రోజు అధికారికంగా జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కౌన్సిలరు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి

**- జూలపల్లి ఎస్ఐ ఎన్.శ్రీధర్**

ఎలిగేడు,ప్రభాతవార్త :



వినాయక చవితి ఉత్సవాలను పండగ వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని జూలపల్లి ఎస్ఐ ఎన్.శ్రీధర్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు ఎలాంఇ ఇబ్బందులు కలవకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. నిమజ్జనం రోజు పోలీసు వారి సూచనలు సలహాలు పాటిస్తూ గ్రామాల్లో ఎలాంఇ గొడవలకు తావు లేకుండా ప్రశాంతంగా నిమజ్జన కార్యక్రమాలను పూర్తిచేయాలని సూచించారు.

# కరెంట్ షాక్‌కు గురైన విద్యార్థి

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



విద్యుదాఘాతానికి చిన్నారి విద్యార్థిని కొలిపాక లాస్య గురైంది. తంగళ్ళపల్లి మండలం మండపల్లి గ్రామ శివారులోని కెసిఆర్ నగర్‌లో గల 97వ బ్లాక్‌లో నివాసముంటున్న కొలిపాక రాము రూపలకు ఇద్దరు కుమార్తెలు. అందులో పెద్ద కుమార్తె ఏడు సంవత్సరాల రెండవ తరగతి బదనపల్లి ప్రభుత్వ పాఠశాలలో లాస్య చదువుతుంది. రోజు వారి మాదిరిగానే పాఠశాలకు వెళ్లేందుకు తయారై బయటకు వచ్చింది. ఆ బ్లాక్‌లోని విద్యుత్ మీటర్లన్నీ ఒక వద్ద గోడకు అమర్చి ఉన్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో ఆ గోడ నుంచి విద్యుత్ షాక్ రావడాన్ని గమనించక తన చెప్పులను తీసుకునేందుకు గోడను ముట్టుకోగా, ఒక్కసారిగా ఆ గోడ నుంచి విద్యుత్ షాక్ తగిలి ఆ చిన్నారి అక్కడికక్కడే కుప్పకూలిపోయింది. ఇది గమనించిన మమత అనే మహిళ పాపను పట్టుకునేందుకు ప్రయత్నించగా, ఆమెకు కూడా విద్యుత్ షాక్ తగిలింది. దీంతో గమనించి పరుగెత్తుకొచ్చిన ఆ చిన్నారి తల్లి రూపకు కూడా విద్యుత్ షాక్ తగలడంతో అసలు అక్కడ ఏం జరుగుతుందో బ్లాక్‌లో ఉన్న వారు తెలుసుకునే లోపే ఆ పాప స్పృహ కోల్పోయింది. హుటాహుటిన పాప తల్లిదండ్రులు ఆ చిన్నారిని కట్టె సహాయంతో లాగి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు మెరుగైన వైద్య చికిత్స అందించడంతో పాపకు పెను ప్రమాదం తప్పింది. ఇకనైనా విద్యుత్ అధికారులు స్పందించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కెసిఆర్ కాలనీ ప్రజలు కోరుతున్నారు.

# నేడు చాకలి ఐలమ్మ వర్ధంతి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

నేడు చాకలి అయిలమ్మ వర్ధంతిని జిల్లా కలెక్టరేట్‌లో ఉదయం 10.30గంటలకు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ బిసి సంఘాల నాయకులు, బిసి అన్ని వర్గాల ప్రజలందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.




# బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించిన తంగళ్ళపల్లి మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన బంటు భూమయ్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యాన్ని మాజీ జడ్పిటిసి పూర్మాని మంజూల రామలింగారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా బియ్యం వితరణ చేసిన మాజీ జడ్పిటిసికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దువ్వాసి దేవరాజ్, బాలసాని శ్రీనివాస్ గౌడ్, పొన్నం రవి గౌడ్, వెలిశాల వినోద్, కందుకూరి దేవయ్య గౌడ్, వెలిశాల రవి, తిప్పరం ఆంజనేయులు, వంకాయ తిరుపతి, పెద్ద రాజయ్య, మొండయ్య, కర్నె సురేష్, కర్నె ఆంజనేయులు తదితరులున్నారు.

# సైనిక్ దళ్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలం బస్వపూర్ గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని సైనిక్ దళ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ మహా అన్నదానంలో యూత్ సభ్యులు వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు సమర్పించి పూజలు చేశారు. అన్నదాన కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు, గ్రామస్తులు తదితరులున్నారు.

# ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలంలోని తెలంగాణ గిరిజన గురుకుల మహిళా కళాశాలలో కాళోజీ జయంతి, తెలుగు భాషా దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ రెహానా ఇఫ్ఫత్, వైస్ ప్రిన్సిపల్ అనూష కాళోజీ నారాయణ రావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఉమ్మడి రాష్ట్ర పాలనలో గత పాలకులు తెలంగాణ భాష పట్ల చూపిన వివక్షతను గుర్తు చేసుకుంటూ మన భాష, యాస మర్చిపోకుండా మన మూలాలను కాపాడుకోవాలని విద్యార్థులకు తెలిపారు. తెలుగు శాఖ నిర్వహించి కవితా పఠనం, ఉపన్యాసం, పాటలు వంటి కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉప ఎన్నికలు వస్తాయి క్యాడర్ రడీగా ఉండాలి

ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలు ఇచ్చి, అధికార దాహంతో రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ నుండి పార్టీ మారిన పది ఎమ్మెల్యేల అనర్హతపై రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పు బిఆర్ఎస్ పార్టీ విజయమని హుజురాబాద్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. పది నియోజకవర్గాలలో ఉప ఎన్నికలు రావడం ఖాయమని, బిఆర్ఎస్ పార్టీ క్యాడర్ అందుకు సిద్దంగా ఉండాలని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆ పది స్థానాలలో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని కౌశిక్‌రెడ్డి జోస్యం చెప్పారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నాలుగు వారాల లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని, హైకోర్టు తీర్పు ఇవ్వడాన్ని బిఆర్ఎస్ పార్టీ స్వాగతిస్తుందని కౌశిక్‌రెడ్డి అన్నారు. దేశంలో ఎక్కడ చూసిన కాంగ్రెస్ పార్టీ డబుల్ స్టాండర్డ్‌గా మిగిలిపోయిందని అన్నారు. హిమాచల్ ప్రదేశ్ ఆరుగురు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు బిజెపికి ఓటు వేస్తే.. 48గంటల్లోపే కాంగ్రెస్ పార్టీ వారిపై అనర్హత వేటు వేసిందన్నారు. అనర్హతకు గురైన ఎమ్మెల్యేలకు ఇక భవిష్యత్తులో పెన్షన్ సదుపాయం కూడా ఇవ్వద్దని, ఆ పార్టీ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. హిమాచల్ ప్రదేశ్‌లో అనర్హత వేటు వేస్తారని, కర్ణాటక రాష్ట్రంలో కాపాడుకుంటారని, తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ఇన్సెంటివ్స్ ఇచ్చి మరి పార్టీలోకి చేర్చుకున్నారని ఎమె ్మల్యే కౌశిక్‌రెడ్డి ఎద్దేవ చేసారు. ఈ రోజు భారతదేశంలోని మొత్తం ప్రజాస్వామ్యవాదులు రాహుల్‌గాంధీని చూస్తున్నదని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి ఎలాగో కార్యెక్టర్ లేదని ప్రజలకు తెలిసిపోయిందని, రాహుల్ గాంధీ రేపు ఏం చేస్తారు అనేది.. దేశం ఎదురుచూస్తుందన్నారు. దేశంలో రాహుల్ గాంధీ ఎక్కడకు వెళ్లిన రాజ్యాంగాన్ని వెంట పెట్టుకుని వెళ్తున్నారని, డిపెండింగ్ ద కానిస్ట్యూషన్ అని వారి మ్యానిఫెస్టోలో పెట్టారని కౌశిక్‌రెడ్డి గుర్తు చేసారు. ఒక పార్టీలో గెలిచిన ఎమ్మెల్యే, ఒక ఎంపి పార్టీ మారితే వారిపై అనర్హత వేటు తెస్తామని, ఆ మ్యానిఫెస్టోలోని 22వ పేజిలో స్వయంగా రాహుల్ గాంధీ చెప్పిన విషయాన్ని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి గుర్తుచేసారు. పార్టీ మారిన వారిపై తీసుకునే చర్యలపై రాహుల్ గాంధీ నిర్ణయం కోసం ప్రజాస్వామ్యవాదులు ఎదురుచూస్తున్నారన్నారు. మూడు రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే.. ఒక్కో రాష్ట్రానికి ఒక్కో పాలసీ ఉంటుందా...? అని కౌశిక్‌రెడ్డి సూటిగా ప్రశ్నించారు. మూడు రాష్ట్రాలలో మూడు విధాలుగా ఉన్న పార్టీని జాతీయ పార్టీ అనడానికంటే సబ్ రీజియన్ పార్టీ అనడం సరైందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంపాదించిన అవినీతి సొమ్ముతో 10ఎమ్మెల్యేలను వెయ్యి కోట్లు పెట్టి కొనుగోలు చేసిన విషయాన్ని రాష్ట్ర ప్రజలు గుర్తిస్తున్నారని కౌశిక్‌రెడ్డి అన్నారు. హైద్రాబాద్ రోడ్ల మీద బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను తిరగనివ్వనని ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను నెల రోజుల తర్వాత అదే రోడ్ల మీద ఉరికించడం కాయమని కౌశిక్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర శాసనసభ స్పీకర్ పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేసే విషయం తీసుకోవాలని కౌశిక్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.



# బ్రాహ్మణకుంట శిఖం భూమిని కాపాడాలని కలెక్టర్‌కు ఫిర్యాదు

- డిప్యూటి తహసీల్దార్‌ను పిలిచి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశం

**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణంలోని బ్రాహ్మణకుంట శిఖం భూమిని కాపాడాలని ఆల్ ఇండియా ఫార్వర్డు బ్లాకు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. శిఖం భూమిలో ఆరు ఎకరాల భూమి అక్రమంగా రెవెన్యూ అధికారులు పట్టాలను ఇచ్చారని వాటిని తక్షణమే రద్దు చేయాలని కోరారు. బ్రాహ్మణకుంట శిఖం భూమి రి సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయించాలని ఇరిగేషన్ శాఖ నుండి ఎన్ఒసి ఇవ్వకూడదని శిఖం భూమిలో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను కూల్చివేయాలని కలెక్టర్‌ను కోరారు. తప్పుడు రిపోర్టులు ఇచ్చిన అప్పటి తహసీల్దార్ నరేందర్, సర్వేయర్‌లపై, ఇరిగేషన్ అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కుంట శిఖం భూమిలో ప్లాట్ల అమ్మకాలు యధేచ్చగా కొనసాగుతున్నాయని కుంట శిఖం భూమి పక్కనే పట్టా భూమి సర్వే నెంబర్ 301ని చూపుతూ దాని పక్కనే ఉన్న 300 సర్వెనెంబరులో ప్లాట్ల క్రయ విక్రయాలు జరుపుతున్నాయని ఆరోపించారు.



సర్వెనెంబరు 301 లో డిటిసిపి లే ఔట్‌లు అనుమతులు లేకుండానే ప్లాట్ల విక్రయాలు చేస్తున్నారని ఆరోపించారు. తక్షణమే దీనిపై చర్యలు తీసుకోవాలని కోరగా జిల్లా కలెక్టర్ స్పందిస్తూ అక్కడే ఉన్న డిప్యూటి తహసీల్దార్‌ను పిలిచి తక్షణమే చర్యలు తీసుకోవాలని అదేశించినట్లు తెలిపారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేస్తున్నాం

ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి,ప్రభాతవార్త :** ప్రభుత్వ పక్షాన ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆయన పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ వైద్య సేవలపై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ విమర్శించడం సమంజసం కాదని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో కోవిడ్‌తో ఎంతోమంది మరణించాలని చాలా మంది సరైన వైద్యం అందక ఇబ్బందులు పడ్డారని, అలాంటి సమయంలో మంత్రిగా ఉన్న కొప్పుల ఈశ్వర్ ఎంతమందిని ఆదుకున్నారని ప్రశ్నించారు. ఇటీవల చాలా మంది, జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నారని, తానేస్వయంగా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వైద్య సేవలపై వైద్యులతో చర్చించడం జరిగిందని పేర్కొన్నారు. త్వరలో ధర్మపురిలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో వైద్యఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్న హరీష్‌రావు తన నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టారని అలాంటిది మంత్రిగా ఉన్న కొప్పుల ఈశ్వర్ కనీసం ధర్మపురిలోని మాత శిశు సంక్షేమ ఆసుపత్రిని సైతం పూర్తి చేయించలేదని విమర్శించారు. గత ప్రభుత్వం ఖజానాను ఖాళీ చేసిందని, అయినప్పటికీ ప్రజల సంక్షేమం



కోసంకాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. బారాసా హాయంలో ధర్మపురిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఐసియు గదులను ఏర్పాటు చేసి వాటిని ఉపయోగించకుండా వాటి పనిముట్లను ఓ గదిలో వేసి తాళం వేశారని పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడి కొద్ది నెలలే అయిందని, ప్రభుత్వంపై బారాస నాయకులు బురదజల్లే మాటలు మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్, శైలేంధర్‌రెడ్డి, వేముల రాజేష్, చిలుముల లక్ష్మణ్, జక్కు రవీంధర్, చీపిరిశెట్టి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేళకు గుర్తింపు

- ఎఐటియుసికి గుర్తింపు పత్రం అందజేసిన యాజమ్యాన్యం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగిన ఎనిమిది నెలల తరువాత ఎట్టకేళకు యాజమాన్యం గుర్తింపు పత్రాన్ని అందజేసింది సోమవారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి గౌరవ అధ్యక్షులు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావుతోపాటు యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్‌లకు సింగరేని సిఅండ్ఎండి బలరాం గుర్తింపు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షులు కూనంనేని సాంబశివ రావు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం ఎఐటియుసికి గుర్తింపు పత్రం ఇవ్వడంతో బాధ్యత తీరినట్లు కాకుండా కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించేందుకు యాజమాన్యం గుర్తింపు సంఘంతో సమావేశాలు ఏర్పాటుచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు వైవి.రావు, ఎల్.ప్రకాష్, కె.స్వామి, కందుకూరి రాజారత్నం, ఆరెల్లి పోశం తదితరులున్నారు.




# ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజాకవి కాళోజి నారాయణరావు




జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** నిజాం నిరంకుశ పాలనపై కలం ఎక్కుపెట్టిన ప్రజాకవి, స్వాతంత్ర్య సమరయోధుడు, పద్మ విభూషణ్ కాళోజి నారాయణరావు అని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రజాకవి, పద్మ విభూషణ్ కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా కలెక్టర్ ప్రాంగణంలో జిల్లా వెనుకబడిన తరగతి అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ భాషకు అస్తిత్వ స్ప్రుహను పెంచడంలో కాళోజీది కీలకపాత్ర అని కొనియాడారు. ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వం పద్మ విభూషణ్ బిరుదుతో గౌరవించిందన్నారు. ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజాకవి కాళోజి నారాయణరావు అని తెలిపారు. తెలుగు భాష పట్ల ప్రజావావికి ఎనలేని మమకారం ఉండేదని, అందుకే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన పుట్టిన రోజును తెలంగాణ భాష దినోత్సవంగా ప్రకటించి అధికారికంగా కాళోజి జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ భావితరాలకు ఆయన స్పూర్తిని అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.రాంబాబు, కలెక్టరేట్ ఏవో హన్మంతరావు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సాయిబాబా, జిల్లా పంచాయతీ అధికారి రఘువరన్, వివిద శాఖల జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తి కాళోజీ

- పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తి ప్రజా కవి కాళోజీ నారాయణ రావు అని పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ అన్నారు. పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో కాళోజీ నారాయణ రావు జయంతిని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ నారాయణ రావు చిత్ర పటానికి ఆయన కౌన్సెలర్లు, మున్సిపల్ సిబ్బందితో కలిసి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. తెలంగాణ ఉద్యమంలో ప్రజా కవి కాళోజీ స్ఫూర్తి ఇమిడి ఉందని, బతుకంతా తెలంగాణ కోసమే అర్పించిన అక్షర తపస్వి కాళోజీ నారాయణ రావు అని అన్నారు. కాళక్షజీ సూ ్ఫర్తి కొనసాగే దిశగా వారి జన్మదినాన్ని తెలంగాణ బాషా దినోత్సవంగా ప్రభుత్వపరంగా జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సెలర్లు రమాదేవి శ్రీధర్, షాహిద సబీర్ ఖాన్, చంద్రశేఖర్, మహంత, మున్సిపల్ మెనేజర్ శివ ప్రసాద్, ఏఈ సతీష్, టౌన్ ప్లానింగ్ అధికారులు శ్రీహరి, వినయ్, జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్, సురేందర్, జెఎఓ నాగవేణి తదితరులున్నారు.

## ఏకగ్రత ఉంటేనే చదువులో రాణిస్తారు

**చొప్పదండి ప్రభాతవార్త:** విద్యార్థులకు చదువుకోవాలనే ఏకగ్రత ఉంటేనే పోటీ ప్రపంచంలో రాణిస్తారని మెమోరి అండ్ సాఫ్ట్ స్కిల్ ట్రైడర్ వరల్డ్ రికార్డు హోల్డర్ దైవాల వేణుకుమార్ అన్నారు. ఈ మేరకు రామడుగు మండల పరిధిలోని వెలిచాల గ్రామంలోని సరస్వతి ఇంగ్లీష్‌మీడియం గోపాల్‌రావుపేటలోని శ్రీపగతి హ స్కూల్‌లో పోటీ పరీక్షలపై నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి కాకుండా చదువుపై ఇష్టంతో చదివితేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. చదివిన అంశం గుర్తుండాలి అంటే టెక్నిక్స్ ట్రిప్స్ ఉండాలాని వాటిని విద్యార్థులకు వివరించారు. సరస్వతి ఇంగ్లీష్‌మీడియం పాఠశాల కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్, శ్రీ ప్రగతి పాఠశాల ప్రిన్సిపాల్ అన్నదానం రాధకృష్ణ, డైరెక్టర్ అట్ల శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# అల్ఫోర్స్‌లో ఘనంగా తెలంగాణ భాష దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో సోమవారం ప్రజాకవి కాళోజి నారాయణ రావు 105వ జయంతి ఉత్సవాలను, తెలంగాణ బాషా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి.నరేందర్ రెడ్డి హాజరై ప్రాంగణంలో ఏర్పాటుచేసినటువంటి కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలో తెలంగాణ యాసకు ప్రత్యేక గుర్తింపు ఉన్నదని, చాలా విశిష్టమయ్యైనదని అన్నారు. కాళోజీ నారాయణరావు తెలంగాణ రాష్ట్ర సాధనకై వారి రచనల ద్వారా యువతలోనే కాకుండా తెలంగాణ ప్రజలలో స్ఫూర్తిని నింపారని తెలిపారు. నారాయణ రావు చిన్నతనం నుండే సాహిత్య రంగానికి ఆకర్షితులై ఎనలేని కృషి చేశారని గుర్తుచేశారు. ప్రత్యేకంగా వారు రచించినటువంటి పలు విప్లవ రచనలు చాలా స్ఫూర్తిదాయకంగా నిలిచాయని, రాష్ట్ర సాధనకై పరోక్షంగా సహకారం అందించాయని చెప్పారు. ప్రతి ఒక్కరు వారి ఆలోచన శైలిని అనుసరించి తెలంగాణ భాష అభివృద్ధికై మార్గాలను సుమగం చేసి వ్యాపింపజేయాలని కోరారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి నృత్యాలు ఆకర్షింపజేశాయి. విద్యార్థులు



ప్రదర్శించినటువంటి కాళోజి తెలంగాణ మకుటం నాటిక ఆలోచింపజేసింది. తెలంగాణ భాష పరిరక్షణకై కృషి చేస్తున్న డాక్టర్ వి.నరేందర్ రెడ్డిని పాఠశాలలో పనిచేస్తున్న తెలుగు ఉపాధ్యాయులందరూ ఘనంగా సత్కరించారు. తెలుగు ఉపాధ్యాయులందరికీ పుష్పగుచ్చాలను అందజేసి, శాలువాలను కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పారమితలో క్రీడా సాంస్కృతిక గృహాల ఆవిర్భావోత్సవ వేడుకలు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ కొత్తపల్లి మండలంలోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో సోమవారం క్రీడా సాంస్కృతిక గృహాల ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ డాక్టర్ ఈ.ప్రసాద్‌రావు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల క్రమశిక్షనలో భాగంగా విద్యార్థులను ఆజాద్, జోస్, ఝున్సాఈ, తిలక్ అనే నాలుగు గృహాలుగా విభజించి వాటికి హైస్ మాస్టర్, కో హైస్ మాస్టర్, కెప్టెన్, వైస్ కెప్టెన్‌లను నియమించి విద్యార్థులను వాటిలో భాగంగా చేసి హౌస్ వారిగా పోటీలను నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల గృహాల వారిగా కవాతును నిర్వహించకి, అతిథులకు గౌరవ వందనం చేశారు. హౌస్ మాస్టర్స్ గృమాల వారిగా పతాకాలను ఎగరవేసి, వారి బృందాన్ని పరిచయం చేశారు. విద్యార్థులచే నిర్వహించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ క్రీడాగృహాలు విద్యార్థులతో క్రమశిక్షణ, బృందాలుగా కలిసి పనిచేయడం, పోటీతత్వాన్ని పెంపొందిస్తాయని పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఈ.ప్రసాదరావు



తెలిపారు. పాఠశాల డైరెక్టర్ టి.ఎస్.వి.రమణ నూతనంగా ఎన్నికైన హౌస్ కెప్టెన్, వైస్ కెప్టెన్‌లచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, రశ్మిత, అనూకర్ రావు, వియుఎం ప్రసాద్, రమణ, వినోద్ రావు, హన్మంత్ రావు, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, సమన్వయకర్తలు రబీంద్ర పాత్రో, భవాని, సరిత, హౌస్ కన్వీనర్స్ పావని, ఎస్.రాజ్, సాంస్కృతిక సమన్వయకర్త సుషన్మ, హౌస్ మాస్టర్లు, హౌస్ కెప్టెన్లు పీఈటీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సంచలనాల కోసమే బండి సంజయ్ తుప్పాల్ స్టేట్మెంట్లు

**- కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కేంద్ర మంత్రి బండి సంజయ్ నిత్యం సంచలనాల కోసమే తుప్పాల్ స్టేట్మెంట్లు ఇస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు మండిపడ్డారు. సోమవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాకు ప్రకటన విడుదల చేశారు. డోమ్స్ ఆర్కిటెక్చర్ అనేది హిందూ వాస్తు నిర్మాణంలో యూరోపియన్, మొగల్, రోమన్ ఆర్కిటెక్చర్‌లో ఉన్న విషయం బండి సంజయ్‌కి అవగాహన ఉండి ఉండదని పేర్కొన్నారు. ఆయన కూర్చునే హోం మినిస్ట్రీ, ప్రధాని మోదీ కూర్చునే సౌత్, నార్త్ బ్లాక్ లోనూ రాజ్పత్ రోడ్ నుంచి డోమ్‌లను పరిశీలించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షాలకు వాటిని కూల్చివేయమని సర్జికల్ స్ట్రైల్ స్టేట్మెంట్ల స్పెషలిస్ట్ అప్పీల్ చేయాలని సవాల్ విసిరారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కరీంనగర్ నియోజకవర్గ ప్రజలకు ఉపయోగపడే పనులపై దృష్టి పెట్టాలని, పండుగల సమయంలో సంచలనాల కోసం రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని సూచించారు.



# ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వాటర్ డిస్పెన్సర్ బహుకరించిన నరేందర్ రెడ్డి

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ ముకరాంపురలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సోమవారం వాటర్ డిస్పెన్సర్‌ను అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి బహుకరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక సమావేశానికి ముఖ్యఅతిథిగా వి.నరేందర్ రెడ్డి హాజరై, మాట్లాడుతూ.. సమాజంలో సేవచేయడం వల్ల తృప్తితో పాటు గుర్తింపు లభిస్తుందని అన్నారు. ప్రతిఒక్కరు ఎటువంటి భేదాభావం లేకుండా సమాజాహితానికి ముందుండాలని కోరారు. అందులో భాగంగానే కరీంనగర్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వాటర్ డిస్పెన్సర్‌ను బహుకరించడం జరిగిందని చెప్పారు. ఈ సేవతో విద్యార్థులకు పరోక్షంగా పేరు అందించిన వారవుతామని చెప్పారు. అదేవిధంగా త్వరలో కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాదన పట్టభద్రుల నియోజకవర్గ శాసన మండలి ఎన్నికలలో బరిలో ఉంటున్నారని, పట్టభద్రుల సంక్షేమమే లక్ష్యంగా ఈ ఎన్నికలలో పోటీ చేస్తున్నాని, అదేవిధంగా పరిష్కారం కానీ సమస్యలు ఎన్నో ఉన్నాయని, ముఖ్యంగా జీవనోపాధి సమస్య, కనీస వేతనం, మౌళిక సదుపాయలు తదితర అంశాలు ప్రధానంగా ఉన్నాయని



చెప్పారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యవర్ధన్ మాట్లాడుతూ.. అల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి సేవా భావ విషయంలోను అగ్రస్థానంలో ఉంటారని, సహాయం చేస్తుంటారని ప్రశంసించారు. మొట్టమొదటి సారిగా ఎన్నికల రణరంగంలోకి పోటీలో నిలబడుతున్న వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ ఘనవిజయం సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల పట్ల ఉదార స్వభావాన్ని చూపిన నరేందర్ రెడ్డిని ప్రిన్సిపాల్, సిబ్బంది ఆప్యాయంగా సన్మానించి ముందస్తుగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



## పొన్నం సత్తయ్యగౌడ్‌కు 14వ వర్ధంతి సందర్భంగా ఘననివాళి

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి ప్రభాకర్ తండ్రి పొన్నం సత్తయ్య గౌడ్ 14వ వర్ధంతి కార్యక్రమం వారి తోటలో జరిగింది. పొన్నం సత్తయ్య గౌడ్ ఘాట్ వద్ద కుటుంబ సభ్యులతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మనోహర్ రెడ్డి, మక్కన్ సింగ్ ఠాకూర్, ఎంపీ సురేష్ షెట్కర్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, సిరిసిల్ల కాంగ్రెస్ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి, కరీంనగర్ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్, సిద్దిపేట డీసీసీ అధ్యక్షులు తుంకుంట నర్సా రెడ్డి, కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి, సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ జా, హుస్నాబాద్, కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేల అనర్హత పిటీషన్‌పై
# తెలంగాణ హై కోర్టు తీర్పు హర్షణీయం

**- పార్టీలకు అతీతంగా శాసనసభ స్పీకర్ నిర్ణయం తీసుకోవాలి**

**- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హై కోర్టు తీర్పు కాంగ్రెస్ పార్టీకు చెంప పెట్టు అని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎమ్మెల్యే అనర్హత పిటీషన్‌పై తెలంగాణ హై కోర్టు తీర్పు రావడం హర్షణీయమని, శాసనసభ స్పీకర్ పార్టీలకు అతీతంగా రాజ్యాంగ బద్ధంగా రాజ్యాంగాన్ని అనుసరించి నడవాల్సిన స్థాయిలో ఉండాలని, వారికి రాజకీయాలు తగవని, జరిగిన విషయాలు స్పీకర్‌కు పూర్తిగా తెలుసునని, బీఆర్ఎస్ పార్టీ టిక్కెట్‌పై ఎన్నికై కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని తిరిగి పార్లమెంట్‌కు పోటీ చేయడం ఇంతకంటే నీచమైన విషయం ఇంకేమైనా ఉంటుందని ప్రశ్నించారు. రాజకీయాల్లో విలువలు ఎటు పోతున్నాయని, కనీసం రానున్న కాలంలోనైనా రాజకీయ విలువలు కాపాడాలని, లేదంటే ప్రజాప్రతినిధులపై ప్రజలకు కనీస గౌరవం లేకుండా పోతుందన్నారు. సరైన న్యాయ నిర్ణయం చేయాల్సిన బాధ్యత స్పీకర్‌పై ఉందని, దీనిని యావత్ తెలంగాణ ప్రజలు చూస్తున్నారని అన్నారు. పైగా చేసిన తప్పును కప్పిపుచ్చుకోవడానికి కడియం శ్రీహరి స్వయంగా హై కోర్టు ఇచ్చిన తీర్పును కూడా అవసరమైతే సుప్రీంకోర్టులో తేల్చుకుంటామని వ్యాఖ్యాలు చేయడం దురదృష్టకమరని అన్నారు. దానం నాగేందర్‌కు ఇది కొత్తేమీ కాదని, గతంలో వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పుడు తెలుగుదేశం పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరి మంత్రి పదవి కోసం పాకులాడిన వ్యక్తి అని, ఇప్పుడు కూడా మంత్రి పదవి కోసమే రేవంత్‌రెడ్డి పక్కన చేరావని, ఇలాంటి నాయకులను ఓటు వేసేటప్పుడు ప్రజలు కూడా ఆలోచించాలన్నారు. స్పీకర్ ఫిర్యాదు చేసిన తరువాత కోర్టుకు పోయే అవకాశం ఎందుకు ఇచ్చినట్లు అని కొప్పుల ఈశ్వర్ ప్రశ్నించారు.

## కరీంనగర్ కమిషనరేట్ కేంద్రంలో
# ఘనంగా కాళోజి జయంతి వేడుకలు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ కమీషనరేట్ కేంద్రంలో సోమవారం కాళోజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అడిషనల్ డీసీపీ ఏ.లక్ష్మీనారాయణ కాళోజి చిత్రపటానికి పూలమాల, పూలు సమర్పించి నివాళులర్పించారు. అనంతరం ఇతర అధికారులు చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ.. కాళోజీ నిజాంకు వ్యతిరేకంగా, తెలంగాణ ఏర్పాటు కోసం చేసిన పోరాటాల్లో పాల్గొన్నారని పేర్కొన్నారు. ఆయన గొప్ప ప్రజాకవి అని, పద్మ విభూషణ్ అవార్డు గ్రహీతని తెలిపారు. అంతేకాకుండా కాళోజీ 100వవ జయంతి సందర్భంగా ఆయన పుట్టినరోజైన సెప్టెంబర్ 9ని తెలంగాణ భాషా దినత్సోవంగా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీఆర్‌బి ఏసీపీ విజయ్ కుమార్, రిజర్వు ఇన్‌స్పెక్టర్ రజినీకాంత్(అడ్మిన్), కుమారస్వామి(ఎంటిఓ), శ్రీధర్ రెడ్డి(వెల్ఫేర్), మినిస్టీరియల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భగవతి, ఆర్విన్‌ట్రీలో కాళోజి జయంతి ఉత్సవాలు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ భగత్‌నగర్‌లోని భగవతి, ఆర్విన్‌ట్రీ పాఠశాలలో తెలంగాణ రచయిత, ఉద్యమకారుడు కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని నిర్వహించేటువంటి తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు కాళోజీ వేషంలో మురిపించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బి.రమణరావు, డైరెక్టర్ బి.విజయలక్ష్మి పాల్గొని కాళోజి చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చైర్మెన్ బి.రమణరావు మాట్లాడుతూ.. వెనుకబడిక తెలంగాణ భాషా ప్రావీణ్యాన్ని మన యాసను ప్రపంచానికి పరిచయం చేసిన వ్యక్తి కాళోజి అని కొనియాడారు. విద్యార్థులు అంతా కూడా కాళోజి జీవిత చరిత్రను తెలుసుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ప్రదర్శింపబడిన నాటికలు పాటలు అలరించాయి. పాఠశాల కరస్పాండెంట్ బి.విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# అధికార పార్టీ మండల కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ కు ఫిర్యాదు చేసిన నేతలు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న అధికార పార్టీ మండల కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని మడిపల్లి రైతులు మండల తహశీల్దార్ రమేష్ బాబుకు వినతి పత్రం అందజేశారు. కాస్రా భూ రికార్డుల కాలం నుండి పట్టాలు కలిగి ఉన్నటువంటి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నాడని పట్టా రైతులు ఫిర్యాదులో పేర్కొన్నారు. వివరాల ప్రకారం.... జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామ శివారులో గల పట్టా వ్యవసాయ భూమి సర్వే నెంబర్ 607, 608, 609, 610, 614, 615 నెంబర్లు గల భూమి కాస్రా పట్టా భూ రికార్డులన్ని పట్టాదారుల పేరు కలిగి ఉన్నాయని, సర్వే నెంబర్ 606 లో రెండెకరాల 21 గుంటల భూమి మాత్రమే సీకం భూమిగా ఉందని, కానీ అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాపై లేనిపోని ఆరోపణలు చేస్తూ పెద్ద చెరువును కబ్జా చేసినట్లు తప్పుడు ఆరోపణలు ప్రభుత్వానికి అందిస్తూ మమ్మల్ని నానా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అధికార పార్టీ మండల కార్యదర్శి అశోక్ అసలు పెద్ద చెరువు సర్వే నెంబర్ 575 లో 35 ఎకరాల 28 గుంటలు శిఖం భూమి అని అతనికి తెలవదా అని వారు పేర్కొన్నారు. మేము సాగు చేస్తున్న భూముల పై పెద్ద చెరువు అని పేర్కొనడం, రైతులను ఇబ్బంది పెడుతూ ప్రభుత్వ అధికారులను తప్పుదోవ పట్టించడమేనని, గత 30, 35 సంవత్సరాల నుండి శిథిలావస్థలో ఉన్న చెరువును వదిలి పెట్టి మా వెనకాల పడడంలో అతని అంతర్యం ఏమిటో తెలియదని గతంలో రైతులందరం కలిసి ఎమ్మార్వో, ఆర్డివో, కలెక్టర్, ఇరిగేషన్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో సంబంధిత అధికారులు వచ్చి ఒకటి, రెండుసార్లు సర్వే నిర్వహించి అసలు పెద్ద చెరువు 575 లో 35 ఎకరాలు 28 గుంటలుగా గుర్తించడం జరిగిందని, సంబంధిత ఆధారాలు, పేపర్ మ్యాపులు, సమాచార హక్కు చట్టం ద్వారా స్వీకరించి అట్టి సమాచారాన్ని మా రైతుల ద్వారా స్వీకరించి అట్టి సమాచారాన్ని మా రైతుల ద్వారా తహశీల్దార్ కు సమర్పించడం జరిగిందని తెలిపారు. తప్పుడు ఆరోపణలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. తహశీల్దార్ కు ఫిర్యాదు చేసిన వారిలో బండి వినయ్, బండి బిక్షపతి, పైతరి రవి, పైతరి శ్రీధర్, గురుకుల రాజయ్య, దాసరపు మల్లయ్య తదితరులు ఉన్నారు.

**అధికారులు విచారణ చేసిన తర్వాతనే రైతులు స్పందించాలి.... మ్యాకమల్ల అశోక్**

గత నాలుగు రోజుల క్రితం మడిపల్లి పెద్ద చెరువు కబ్జాకు గురి అయ్యిందని జమ్మికుంట తహశీల్దార్ కి కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మ్యాకమల్ల అశోక్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఆయన చేసిన ఆరోపణ పైన అధికారులు ఎటువంటి విచారణ చేపట్టకుండానే సోమవారం కబ్జా చేసినటువంటి రైతులు తహశీల్దార్ కి నాపై ఆరోపణలు చేస్తూ ఫిర్యాదు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. నేను రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లుగా నాపై చిత్రీకరించడం జరిగిందని, అయితే నేను ఇచ్చినటువంటి ఫిర్యాదు పైన విచారణ జరిపి చెరువు కబ్జా గురి అయిందా లేదా అనేటువంటి విషయాన్ని అధికారులు చెప్పాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.



# హుజూరాబాద్ వార్త

## మాతృభాషను కాపాడుకునే బాధ్యత మనందరి పై ఉంది

### -- సిఐ తిరుమల్ గౌడ్

**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:**

తెలుగు భాషలో తెలంగాణ భాషకు ఒక ప్రత్యేకత ఉందని, మాతృభాషను కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందని హుజూరాబాద్ సిఐ తిరుమల్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం మాతృభాషా దినోత్సవం సందర్భంగా హుజూరాబాద్ పట్టణంలోని వివిధ విద్యాసంస్థల్లో మాతృభాషా



దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల, వాగ్దేవి డిగ్రీ కళాశాలలతో పాటు పలుచోట్ల వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ తిరుమల్ గౌడ్ మాట్లాడుతూ.... తెలంగాణ భాష, యాస మండలికాన్ని మనమంతా పరిరక్షించాలని అన్నారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆంజనేయ రావు మాట్లాడుతూ.... ప్రజా కవి, పద్మ విభూషన్, స్వర్గీయ కాళోజీ నారాయణ రావు తెలంగాణ మండలికానికి ఎనలేని సేవ చేశారని అన్నారు. ఈ సందర్భంగా కవి వెంకటేశ్వర్లు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ యూసుఫ్, మహమ్మద్ అలీ, కళాశాల కరస్పాండెంట్ ఏనుగు మహిపాల్ రెడ్డి, నవీన్ కుమార్, పున్నం చందర్, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో....**

జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పిజీ కళాశాలలో సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ అధ్యక్షతన తెలుగు విభాగం ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. తెలంగాణ ప్రజా కవి, స్వర్గీయ కాళోజీ నారాయణ రావు జయంతిని పురస్కరించుకోని తెలంగాణ భాషా దినోత్సవం జరిపారు. కాళోజీ నారాయణ రావు తెలంగాణ చేసిన సేవలను కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. ఓదెల్ కుమార్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగు సహాయ ఆచార్యులు డాక్టర్ శ్యామల, సహాయ ఆచార్యులు డాక్టర్ రాజేంద్రం, డాక్టర్ గణేష్, డాక్టర్ మాధవి, ఉమాకరణ్, రాజకుమార్, కిరణ్ కుమార్, డాక్టర్ రవి, అతివాస్ రెడ్డి, రవీందర్, డాక్టర్ సుష్మా, డాక్టర్ రవి ప్రకాష్, ప్రశాంత్, అరుణ్ రాజ్, సాయి కుమార్, అనూష్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కార్డ్ హోల్డర్స్ కోసం ఉచిత శిక్షణా శిబిరం

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామంలో 2024 ఆగస్టు 21 నుండి సెప్టెంబర్ 9 వరకు లేబర్ కార్డ్ హోల్డర్స్ కోసం నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (నాక్) ఆధ్వర్యంలో 15 రోజుల ఉచిత శిక్షణా శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరానికి సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ కరుణాకర్, సీనియర్ డెమాన్‌స్ట్రేటర్ దేవేందర్ నాయకత్వం వహించారు. శిక్షణ, ఇటుకలు వేయడం, కాంక్రీట్ మిక్సింగ్ తో సహా ఆధునిక భవన నిర్మాణ సాంకేతికతలపై దృష్టి సారించింది. ఉచిత శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న వారు, అనుభవజ్ఞులైన బోధకుల నుండి అనుభవం, మార్గదర్శకత్వం పొందారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి ప్రతి ఒక్కరికి శిబిరం పూర్తయిన తర్వాత రూ. 300 స్టైఫండ్, ప్రభుత్వం జారీ చేసిన ధృవీకరణ పత్రాన్ని అందుకుంటారు. ఈ శిబిరానికి లేబర్ కార్డ్ హోల్డర్స్, పురుషులు, మహిళలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో హాజరైనా వారు కరుణాకర్, దేవేందర్ అందించిన శిక్షణ, మార్గదర్శకత్వం ద్వారా ప్రయోజనం పొందారు. లేబర్ కార్డ్ హోల్డర్ల నైపుణ్యాలు, పరిజ్ఞానాన్ని పెంపొందించడం, నిర్మాణ పరిశ్రమలో మెరుగైనా ఉపాధీ అవకాశాలను పొందేందుకు వీలు కల్పించడం లక్ష్యంగా కార్యక్రమం నిర్వహించారు.

## జామే మస్జీద్ మేనేజ్‌మెంట్ కమిటికి సన్మానం

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ జామే మస్జీద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్‌మెంట్ కమిటి అధ్యక్షులుగా ఎన్నికైన మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తో పాటు పాలకవర్గంకు సోమవారం ఘనంగా సన్మానం జరిగింది. ఏక్ మినార్ మసీద్ అధ్యక్షుడు మహ్మద్ జలాలుద్ధీన్ అక్బర్ ఆధ్వర్యంలో నాయకులు మహమ్మద్ రఫీక్, ఎండి. హబీబ్ ఖాన్, మహమ్మద్ అంజాద్, మహమ్మద్ ఇర్ఫాన్, ఇమ్రాన్ ఖాన్, అమిదుల ఖాన్, రియాసత్ అలీ లను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మత పెద్ద షేక్ నయీమ్ మౌలానా, ముజామిల్ నవాబ్ ఖాన్, దూలె భాష రహీం, మీర్జా ఆరీఫ్ భేగ్, సల్మాన్, అంకుఖాన్ చాంద్, మున్వర్ ఖాన్, కరీం, పలువురు నాయకులు పాల్గొన్నారు.



## వినాయకుని పూజల్లో.. పాల్గొన్న ముస్లిం మహిళ.. సర్వత్ర హర్షం..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

భగవంతుని సన్నిది చేరడానికి ఈ కలియుగంలో ఆయన ఆశీస్సులు పొందడానికి కులాలు, మతాలు, ఆస్తులు, అంతస్తులు ఎవి అడ్డుకావని,



పరిపూర్ణమైన భక్తి విశ్వాసం భగవంతున్ని సన్నిదిలో చేర్చుతుందని ముస్లిం మహిళా భక్తురాలు చాటిచెప్పడంతో జమ్మికుంట పట్టణంలో సర్వత్ర హర్షం వ్యక్తం అవుతున్నది. సోమవారం మూడోవ రోజున జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు మారుతినగర్‌లో ఉదయం జరిగిన గణపయ్య పూజలలో ముస్లిం మహిళ పూజసామాగ్రితో వచ్చి మంటపంలో అందరితో కలిసి, వినాయక నవరాత్రి పూజల్లో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ముస్లిం మహిళ వినాయకుని నవరాత్రులు ఒక హిందువులకే పరిమతం కాదని, సర్వమతాలకు ఆదర్శమని ఆమె ఋజువు చేసింది. మత సామరస్యానికి ప్రతీకగా పండుగలు నిలుస్తాయని ప్రతి ఒక్కరు నిష్ట, నియమాలతో, మనస్ఫూర్తిగా భగవంతున్ని పూజించాలని, ఆపదలో ఉన్న తోటి మనుషులను చేతినైన మేరకు ఆదుకోవాలని, అప్పుడే భగవంతుడు మనల్ని అనుగ్రహిస్తాడని ఆ మహిళ తెలపడంతో అక్కడ ఉన్న స్థానికులు సంతోషాన్ని వ్యక్తం చేసారు.



## పాపయ్యపల్లి గ్రామానికి రోడ్డును నిర్మించాలని ప్రజల నిరసన

**శంకరపట్నం, ప్రభాత వార్త:**

శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామ పరిధీలోని పాపయ్యపల్లి గ్రామానికి ఇటీవల కురుస్తున్న వర్షాలకు ప్రజలకు రాకపోకలు అంతరాయం కలుగుతుందని సోమవారం గ్రామ ప్రజలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ... నిత్యం కేశవపట్నం గ్రామానికి నిత్యావసర సరుకులకు కానీ ఏ ఇతర అవసరాలకు మండల కేంద్రానికి రావాలన్నా ఇబ్బందికరంగా ఉందని, వర్షాలు కురియడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి వాగు పై కల్వర్టు నిర్మించాలని గ్రామస్థులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి

**- టియుఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ కోరారు. ఈ నెల 27న హైదరాబాద్ హరిహర కళాభవన్‌కి జరిగే తెలంగాణ ఉద్యమకారులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ పాల్గొన్నారు. కలెక్టరేట్ నుంచి అమరవీరుల స్థూపం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద సన్మాన కార్యక్రమం పోస్టర్లను ఆవిష్కరించారు. ఉద్యమకారులు 27న హైదరాబాద్‌లో జరిగే ఉద్యమకారుల సన్మాన కార్యక్రమానికి భారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దబ్బెట చంద్రకళ, నూనె రాజేశం, శంకర్, సురేందర్, సుధాకర్, రవి, మంద భాస్కర్, రాజు, సదాశివ, కుమారస్వామి, శ్రీనివాస్, రాములు, కనకయ్య, సదానందం, అంజి, ధనుంజయ, గగన్, మల్లయ్య, తిరుపతి, చంద్రయ్య, కొమురయ్య, సమ్మయ్య, కిష్టస్వామి, రౌతు సందీప్ తదితరులున్నారు.

# సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం రావాల్సిన బకాయిలు చెల్లించాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన విద్యుత్, బొగ్గు బకాయిలు వెంటనే చెల్లించాలని బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. సింగరేణి ఆర్జీ 2 ఓసిపి 3 బేస్ వర్క్‌షాప్‌లో సోమవారం గేట్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, ప్రధాన కార్యదర్శి వై.సారంగపాణి మాట్లాడారు. సంవత్సరాల తరబడి ఆర్థిక ప్రయోజనమైన బకాయిలను చెల్లించడానికి జాప్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని వారు తీవ్రంగా ఖండించారు. సింగరేణి ఆర్థిక పురోగతిని సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం బకాయిలను చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంఘ్ పిట్ కార్యదర్శి గట్టు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు వేణుగోపాల రావు, మాదాసి రవీందర్, ప్రమోద్, రౌతు రమేష్, నూతి శ్రీమన్నారాయణ, దరావత్ తిరుపతి, మామిడి స్వామి, మినుగు సంతోష్, లింగ నాయక్ తదితరులున్నారు.

# జీరో హార్మ్ దిశగా ముందుకు పోవాలి

**- జీఎం సేఫ్టీ కార్పొరేట్ చింతల శ్రీనివాస్**

**- కంపెనీ స్థాయి రక్షణ అవగాహన సదస్సు**

గోదావరిఖని, ప్రభాతవార్త.

జీరో హార్మ్ దిశగా సింగరేణి ముందుకు పోవాలని, ప్రమాదాల రహిత సింగరేణిగా తీర్చిదిద్దేందుకు మనవంతు కర్తవ్యాన్ని ప్రతీ ఒక్కరూ నెరవేర్చాలని సింగరేణి జీఎం సేఫ్టీ కార్పొరేట్ చింతల శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఇల్లందు క్లబ్‌లో గనులలో భద్రతను మెరుగు పరచడం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి సోమవారం సమీక్ష సమావేశం న్విహించారు. ముఖ్య అతిథిగా జీఎం సేఫ్టీ కార్పొరేట్ చింతల శ్రీనివాస్ పాల్గొనగా, ఆర్జీ 1 జీఎం డి.లలిత్ కుమార్ అధ్యక్షత వహించారు. గనులలో రక్షణ చర్యలు పటిష్టంగా అమలు పరిచేందుకు, ప్రమాదాలు జరగకుండా బొగ్గు ఉత్పత్తి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి జీఎం సేఫ్టీ కార్పొరేట్ చింతల శ్రీనివాస్ వివరించారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఏరియాల వారిగా గనులలో తీసుకుంటున్న రక్షణ చర్యలు, ఇప్పటి వరకు గనుల వారిగా జరిగిన ప్రమాదాలకు గల కారణాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో జీఎం సేఫ్టీ ఆర్జీ రీజియన్ కెహెచ్ఎన్ గుప్తా, జీఎం సేఫ్టీ కొత్తగూడెం రీజియన్ కేజీ తివారీ, జీఎం సేఫ్టీ




బెల్లంపల్లి రీజియన్ కె.రఘు కుమార్, ఏరియా ఇంజనీర్ దాసరి వెంకటేశ్వర్ రావు, ఇన్‌ఛార్జి ఏరియా సేఫ్టీ అధికారి సాయి ప్రసాద్, అన్ని ఏరియాల ఇంజనీర్లు, ఏరియా సేఫ్టీ అధికారులు, రీజియన్ జెఎస్ఓ ఈఅండ్ఎం ఇంజనీర్లు, ఐఎస్ఓఅండ్‌జెఎస్ఓ ఇతర అధికారులు, మైన్ సేఫ్టీ అధికారులు తదితరులున్నారు.

# గాంధీ నగర్ గణపతి మండపం వద్ద అన్నదానం

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

గణేష్ నవరాత్రుత్సవాల్లో భాగంగా సోమవారం పట్టణంలోని గాంధీనగర్ గణపతి మండపం వద్ద పట్టణానికి చెందిన వార్త దినపత్రిక సీనియర్ జర్నలిస్ట్, పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మేర్గు జ్యోతి యాదగిరి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు అన్నదానం చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్‌లు గణపతిని దర్శించుకొని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గాంధీ నగర్ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మేర్గు యాదగిరి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అనుమాల అరుణ బాబు రావు, మేడి శ్రీనివాస్, కామణి వెంకన్న, మేడి శ్రీధర్, సామల రాజేంద్ర ప్రసాద్, చిలగాని సందీప్, అనుమాల సూరజ్, కామని శ్రీకాంత్, దేవరకొండ మణిదీప్, గుంటి సాయి,



బొమ్మసాయి, తుమ్మ నిశాంత్, ఆషాడపు క్రాంతి, సముద్రాల విష్ణు, సురేష్ తదితరులున్నారు.

## ఈ నెల 21న వేలం

పెద్దపల్లి, ప్రభాతవార్త.

వ్యవసాయ మార్కెట్‌కమిటీ పెద్దపల్లి యార్డులో నూతనంగా నిర్మించిన 15 షాపులను అద్దె ప్రాతిపదికన కేటాయించేందుకు ఈ నెల 21న ఉదయం 11గంటలకు ఆన్‌లైన్ వేలం నిర్వహించడం జరుగుతుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం షాపులలో 2 ఎస్సీల కొరకు, 1 ఎస్టీల కోసం, 4 బిసిల కోసం కేటాయించబడినవని, 8 జనరల్ ప్రకారం ఆయా వర్గాల వారి నుంచి దరఖాస్తులు కోరడం జరుగుతుందని తెలిపారు. వేలంలో పాల్గొనేందుకు ఈ నెల 10 నుంచి 16 వరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ పని వేళల్లో 3వేల రూపాయలు డిమాండ్ డ్రాఫ్ట్ నాన్ రిఫండబుల్ చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తుతోపాటు 50వేల రూపాయల దరావత్ మొత్తండిమాండ్ డ్రాఫ్ట్ రూపేణా ఉన్నత శ్రేణి కార్యదర్శి వ్యవసాయ మార్కెట్ కమిటీ పెద్దపల్లి పేరుపై చెల్లుబాటు అయ్యే విధంగా ఈ నెల 19 సాయంత్రం 5గంటల లోపు దాఖలు చేయాలని సూచించారు.

# పెద్దపల్లి వార్త



పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

## ఆటో డ్రైవర్‌కు మడిపల్లి మల్లేష్ సహాయం

గోదావరిఖని, ప్రభాతవార్త.



గత 30 సంవత్సరాల నుంచి ఎఫ్‌సిఐ క్రాస్ రోడ్డు అడ్డాలో ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్న రామగుండం కార్పొరేషన్ 4వ డివిజన్ కృష్ణానగర్‌కు చెందిన ఎనగందుల నారాయణ గత కొద్ది నెలల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి కాలు కొల్పోగా అతని కుటుంబ దీన స్థితిని సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపల్లి మల్లేష్‌కు ఫోన్ ద్వారా తెలుపగా, 25 కిలోల బియ్యం, నిత్యవ సరుకులను ఆటో యూనియన్ నాయకులు ఎల్లే శ్రీనివాస్ ద్వారా సోమవారం అందజేశారు. దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని ఈ సందర్భంగా మల్లేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు రాజయ్య, కుమార్ తదితరులున్నారు

## కాళోజీ నారాయణ రావు జయంతి

గోదావరిఖని, ప్రభాతవార్త.



ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతిని పురస్కరించుకొని సోమవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ కాళోజీ నారాయణ రావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.వి.రామన్, సీనియర్ అసిస్టెంట్ పబ్బాల శ్రీనివాస్, ఆర్ఐ శంకర్ రావు, సీనియర్ అకౌంటెంట్ రాజ్‌కుమార్, నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## శిక్షణ పొందిన టీచర్స్‌కు అభినందనలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

గత వారం రోజులుగా హైదరాబాద్ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రధాన కార్యాలయంలో జరిగిన గైడ్స్ కెప్టెన్ ట్రైనింగ్‌కు విశ్వ భారతీ టీచర్స్ సునీత, నితిష హజరై బేసిక్ కోర్సు పూర్తి చేశారు. క్యాంప్ ఆఫీసర్ వెంకట లక్ష్మి కోర్సు పూర్తి చేసిన విశ్వ భారతి టీచర్స్‌కు సర్టిఫికేట్స్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా విశ్వ భారతి పాఠశాలల చైర్మన్ బందారపు యాదగిరి స్కౌట్ అండ్ గైడ్ బేసిక్ కోర్సు పూర్తి చేసిన టీచర్స్‌ను ఒక ప్రత్యేక కార్యక్రమంలో సోమవారం అభినందించి, సర్టిఫికేట్స్ ప్రదానం చేశారు. స్కౌట్స్ అడ్ గైడ్స్ విద్యార్థులు దాదాపుగా 300 మంది ఉన్న విశ్వ భారతి విద్యా సంస్థలలో వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించేందుకు, క్యాంప్‌లు చేపట్టేందుకు వీరికి ట్రైనింగ్ ఇప్పించినట్లు తెలిపారు.



## వంట పథకాన్ని ప్రైవేటుపరం చేయవద్దు

ఏఐటియుసి జంపాల రవీందర్



**ములుగు, ఆగస్టు 9, ప్రభాతవార్త:** మధ్యాహ్న భోజనం కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఏఐటియుసి జిల్లా నాయకులు జంపాల రవీందర్ అన్నారు. వంట కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం ములుగు ఎంఈఓ సామల శ్రీనివాస్‌కు వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా జంపాల రవీందర్ మాట్లాడుతూ వంట కార్మి కులను తొలగించరాదని, ప్రైవేటుపరం చేసే విధానం విరమించుకోవాలని వినతి పత్రం లో కోరారు. ఎన్నికల ముందు ప్రకటించిన మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా రూ. 10 వేలు వేతనం వెంటనే చెల్లించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు తరగతి తో సంబంధం లేకుండా ప్రతీ విద్యార్థికి రూ. 25 చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో నాయకులు రాజకుమారి, లక్ష్మీ, కమలక్క, భాగ్య, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## హసన్ పర్తి గాంధీనగర్‌లో ఘనంగా గణనాధుని పూజలు

హసన్ పర్తి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:



గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66వ డివిజన్ హసన్ పర్తి బస్టాండ్ సమీపంలో గాంధీ నగర్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాధునికి డివిజన్ ప్రజలు పెద్ద ఎత్తున పూజలు నిర్వహిస్తున్నారు. సుమారు పది అడుగుల ఎత్తులో ఎంతో ఆకర్షణీయంగా ఉన్న వినాయకుడి ప్రతిమ ఎంతో ఆకర్షణీయంగా ఉండడంతో ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ప్రతిరోజు పూజలు నిర్వహిస్తున్నారు. మూడవ రోజైన సోమవారం హసన్ పర్తి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎలుకరాజు సదానందం కుటుంబ సమేతంగా పూజలు నిర్వ హించి గణనాధుని తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నో ఏళ్లుగా, ఎంతో వైభవంగా వినాయక నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్న గాంధీనగర్ యూత్ సభ్యులను, నిర్వాహకులైన దీకొండ బిక్షపతి, ఆరెల్లి వెంకటస్వామి, చెన్నూరి శ్రీనివాస్, శ్రీకాంత్, పోరండ్ల వెంకటేష్, కిరణ్, పోరండ్ల శ్రీకాంత్, కుంభాకర్ సాయి, గౌరవ అధ్యక్షుడైన వల్లాల గణేష్‌లను అభినందించారు. గ్రామంలో ఉన్న యువత తొమ్మిది రోజులపాటు ఎంతో భక్తి శ్రద్ధలతో పండుగను నిర్వహించుకోవడం, నిమజ్జనం సైతం ప్రశాంత వాతావరణంలో జరుపుకొని గ్రామ పేరు ప్రతిష్టలను ఇనుమడింప జేయాలని ఆయన కోరారు.

## దైవభక్తిని చాటుకున్న ముస్లిం యువకుడు

ప్రభాతవార్త, ఎల్కతుర్తి:



హసన్ పర్తి మండల కేంద్రం లోని గాంధీ నగర్ సమీపంలో నెలకొల్పి వినాయకుడి విగ్రహానికి 12 కిలోల లడ్డును తయారు చేపించి తమ దైవభక్తిని చాటుకున్న మహమ్మద్ పాషాను పలువురు అభినందించారు. దైవభక్తికి కులాలతో, మతాలతో సంబంధం ఉండదని నిరూపించిన ఆ యువకుడి మనిషి తత్వాన్ని అందరూ ఆదర్శంగా తీసుకొని మెలగాలని చెప్పకనే చెప్పాడు. మనిషిగా పుట్టిన మనమందరము తోటి మనుషులను ప్రేమించుటకు దేవుళ్ళు అడ్డురారని, దేవుళ్ళ పేరుతో మనుషుల మధ్య విభేదాలు సృష్టించడం ఏ దేవుడికి ఉండదని ప్రజలు గ్రహించి, ఒకరినొకరు గౌరవించుకొని మానవత్వాన్ని చాటుకోవాలని నిర్వాహకులు తెలిపారు. వినాయకుడి విగ్రహ కమిటీ సభ్యులైన దీకొండ బిక్షపతి, అరెల్లి వెంకటస్వామి, చెన్నూరి శ్రీకాంత్, ఇన్సూరెన్స్ వెంకన్న, పోరండ్ల వెంకటేశ్వర్లు తదితరులు మహమ్మద్ పాషాను ప్రత్యేకంగా అభినందించారు.

## మిత్రుడు అకాల మృతి బాధాకరం : ప్రెస్ క్లబ్

ప్రభాతవార్త, ఎల్కతుర్తి:

ఎల్కతుర్తి మండల కేంద్రంలో జర్నలిస్టుగా విధులు నిర్వహిస్తున్న హింగె అశోక్ అనారోగ్యంతో(హార్ట్ ఎటాక్‌తో) మృతి చెందడం బాధాకరమని ఎల్కతుర్తి మండల ప్రెస్ క్లబ్ నుంచి సంతాపం తెలియజేసినట్లు మండల అధ్యక్షులు బాణాల ధనరెడ్డితో పాటు ఉపాధ్యక్షులు సాతురి కిష్టయ్య ప్రెస్ క్లబ్ నుంచి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ధన రెడ్డి మాట్లాడుతూ.. అశోక్ మృతి చెందడం బాధాకరమని వారి కుటుంబ పిల్లలు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని భగవంతుని వేడుకున్నట్లు ప్రెస్ క్లబ్ నుండి సంతాపం వ్యక్తం చేస్తున్నట్లు వారు ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే ప్రెస్ క్లబ్ నుండి ప్రభుత్వం నుండి వచ్చే సహాయ సహకారాలు సాధ్యమైనంతవరకు కుటుంబానికి అందిస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## యువకుల భవిష్యతే నా భవిష్యత్తు

-క్యారం బోర్డు వితరణలో అంబాల రాజు

**ప్రభాతవార్త, ఎల్కతుర్తి:** మండలంలోని ఇందిరనగర్ గ్రామానికి చెందిన



యూత్ యువజన సంఘానికి బొడ్రాయి దగ్గరలో ఉన్న గణేష్ విగ్రహం ఆవరణలో ఆడుకోవడానికి అంబాల రాజు క్యారం బోర్డును యూత్‌కు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడూ.. బొడ్రాయి దగ్గర గణపతి విగ్రహం యూత్ సభ్యులకు అంబాల రాజ్ కుమార్ తన సొంత ఖర్చులతో రూ.2700 విలువగల క్యారం బోర్డు అందజేయడం జరిగిందని, పిల్లల సంతృప్తిని అందించడం నాకు తృప్తికరమని, వారికి క్రికెట్ కిట్టుతో పాటు జిమ్ లాంటివి రానున్న రోజుల్లో అందిస్తామని, యువకుల భవిష్యతే నా భవిష్యత్తు అని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అధ్యక్షులు సందెల నరేష్, ఉపాధ్యక్షులు గొర్రె శ్రీకాంత్, పాలకవర్గ సభ్యుడు మిట్టపల్లి దినేష్, మాజీ వార్డు సభ్యులు కదారి సందీప్, తాడూరు కుమారస్వామి, సందేల మధు, గద్దెల రాజు, అంబాల చరణ్, గొర్రె రజినీకాంత్, సాతూరి కిరణ్, కోరే ఐలుమల్లు, కదారి సురేందర్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ మృతి బాధాకరం

రైతు రక్షణ సమితి అధ్యక్షులు భాస్కర్

**ప్రభాతవార్త, ఎల్కతుర్తి:** మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఇండియా భాస్కర్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. హింగే అశోక్ పత్రిక రంగంలో గత 15 ఏళ్ల నుండి సుదీర్ఘంగా పనిచేసే ప్రజలకు ప్రభుత్వానికి వరధిగా ఉండి సేవలందించిన ఘనత ఉందని, అతను మృతి బాధాకరమని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, మాజీ సర్పంచ్ అధ్యక్షులు బూర్గుల రామారావు, కుడితాడి రాజు, ఈఠ కృష్ణవేణి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## తహసీల్దార్‌ను కలిసిన సంఘాల నాయకులు

నల్లబెల్లి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

ఇటీవల నల్లబెల్లి మండల తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన ముప్పు కృష్ణను దళిత సంఘాల నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం మండల ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని దళిత సంఘాల నాయకులు తహసీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘాల నాయకులు పరికి కోర్నేల్ బట్టు సాంబయ్య, పరికి రత్నం, రవి తదితరుల పాల్గొన్నారు.

చొప్పదండి వార్త

## భక్తి శ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకోవాలి

- విహెచ్‌పి అధ్యక్షులు పడకంటి క్రిష్ణ

**చొప్పదండి ప్రభాతవార్త:** వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని విశ్వహిందు పరిషత్ మండల శాఖ అధ్యక్షులు పడకంటి క్రిష్ణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక మండప నిర్వాహకులు మండప పరిసరాల్లో శుభ్రతను పాటిస్తూ ఉత్సవాలు నిర్వహించుకోవాలని అన్నారు. మహిళలు పాల్గొనేటట్లు చూస్తూ తులసి పూజ, కుంకుమపూజ, గోమాత పూజ, అన్నదానం నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు మెలుముురి రమేష్, దూస రాము, దండెలింగన్న, ఎన్నం మునిందర్, సిరిపురంశ్రీనివాస్, దండె మహేష్, చల్లా అనూష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజి జయంతి

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని రుక్మాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో కాళోజి జయంతి సందర్భంగా తెలుగుబాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజి నారాయణ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూరి శ్రీదర్ మాట్లాడుతూ కాళోజి సేవలను కొనియాడారు. నిజాం కాలంలో రాజకారులపై, ఆంధ్రపెత్తనందారులపై వ్యతిరేఖంగా రాసిన కవితలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలోతెలుగు ఉపాధ్యాయులు బండపెల్లి మల్లికార్జున్, సముద్రాల అంజయ్య, గట్టు శ్రీవాణి, సంగంబట్ల సురేందర్, మాదవరపు శారద, సుంకె ఉమాదేవి, సిఆర్‌పిలు రమేష్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆటోయూనియన్ కార్యవర్గం ఎన్నిక

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి ఆటో యూనియన్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు ఆటో డ్రైవర్లు సోమవారం సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా తీగల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా సూర్ల రాజు, కోశాధికారిగా బొడిగె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా మల్యాల తిరుపతి, ప్రధాన సలహాదారులుగా మహ్మద్ ఖాలీల్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం నియమ నిబంధనలకు లోబడి సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని కోరారు. వారి ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో ప్రజా కవి కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, కమిషనర్ సంపత్ రెడ్డిలు కాళోజీ నారాయణ రావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుడు ప్రజల ఆవేదనను కాళోజీ గేయాలు, కవిత్వాల రూపాల్లో తెలియజేశారని, నిజాం నిరంకుశత్వానికి, అరాచక పాలనకు వ్యతిరేకంగా కలం ఎత్తడిన పుట్టుక చావులు కాకుండా బతుకంతా తెలంగాణ కోసం అంకితం ఇచ్చిన గొప్ప మహానీయుడు కాళోజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సెలర్ జోగిని శంకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్, మున్సిపల్ వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులున్నారు.



## వాడవాడల కొలువు దీరిన గణనాథులు

- ప్రత్యేక పూజలు చేసిన నాయకులు


చందుర్తి, ప్రభాతవార్త.



వినాయక చవితి సందర్భంగా మండపాల్లో కొలువైన గణనాథుడు మూడవ రోజు ఘనమైన పూజలు అందుకున్నాడు. వినాయక మండపాల్లో కొలువు దీరిన గణపయ్యలను భక్తులతోపాటు రాజకీయ నేతలు దర్శించుకొని పూజలు నిర్వహించారు. పలు మండపాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. చందుర్తి మండల కేంద్రంలో స్నేహ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకుని వద్ద సోమవారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు., సనుగుల, కిష్టంపేట గ్రామాల్లో వినాయక మండపం వద్ద మాజీ జడ్పీటిసి నాగం కుమార్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అలాగే మిగతా గ్రామాల్లో కూడా గణేష్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే అన్నదాన కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేశారు.

## పొన్నం సత్తయ్యగౌడ్‌కు నివాళులర్పించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ, ట్రాన్స్‌పోర్ట్ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి పొన్నం సత్తయ్యగౌడ్ వర్ధంతి సందర్భంగా వారి సమాది వద్ద నివాళులర్పించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.

## విష జ్వరంతో వ్యక్తి మృతి

వెల్గటూర్, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని స్తంభంపెల్లి గ్రామంలో అవ్వ లింగయ్య(46) వ్యక్తి జ్వరంతో సోమవారం మృతి చెందాడు. కొన్నిరోజులుగా జ్వరంతో బాధపడుతున్న లింగయ్య పరిస్థితి విషమించడంతో కరీంనగర్ లోని సన్ షైన్ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో గ్రామంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి.

## ఘనంగా ప్రజా కవి కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగు సాహితీ రంగానికి ప్రజా కవి కాళోజీ చేసిన సేవలు మరువలేనివని, తెలంగాణ ప్రాంతంలో ఎంతో మంది కవులకు స్ఫూర్తినిచ్చిన దార్శనీకుడు కాళోజీ నారాయణ రావు అని, తెలంగాణ బాషా పరిరక్షణకు కృషి చేయడంతోపాటు తన కవితలతో ప్రజల్లో ఉద్యమ చైతన్యం నింపిన మహానీయుడుగా అభివర్ణించారు. భారత దేశ అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్‌తో సన్మానింపబడిన ప్రజా కవి కాళోజీ నారాయణ రావు స్ఫూర్తిని ప్రజలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మద్యాహ్న భోజనం బాగుండడం లేదని విద్యార్థుల ఆందోళన

ధర్మపురి, ప్రభాతవార్త :



ధర్మపురి మండలం, ఆరెపల్లి గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మద్యాహ్నం భోజనం బాగుండడం లేదని పాఠశాల విద్యార్థులు సోమవారం ఆందోళన వ్యక్తం చేశారు. అన్నంలో వెంట్రుకలు పురుగులు వస్తున్నాయని, వంట మనుషులు మద్యాహ్న భోజనం అందించే విషయంలో నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. సదరు వంట మనషులను తొలగించాలని డిమాండ్ చేస్తూ పాఠశాల నుండి ఇంటికి వెళ్లిపోయారు.

## బస్తీ దవాఖాన ఆకస్మిక తనిఖీ

జగిత్యాల రూరల్, ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణ శివారులో గల తారక రామారావు నగర్‌లో బస్తీ దావఖాన సోమవారం డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ ఎన్.శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీ చేశారు. దావఖనా అటెండెన్స్ రిజిస్ట్రర్ రోజువారి పేషెంట్ రిజిస్ట్రర్ ల్యాబ్‌కు సంబంధించిన రికార్డులు ప్రస్తుత ఎంత మొత్తంలో నిత్యవసర మందులు నిల్వ ఉన్నాయి దావఖానలో ఎలాంటి సౌకర్యాలు అందిస్తున్నారు. వంటి వాటిని తనిఖీ చేయడం జరిగింది. ప్రజలకు వ్యాపిస్తున్న అంటు వ్యాధుల పట్ల జాగ్రత్తలు వహించాలని పలుసూచనలు చేశారు.

# వేములవాడ వార్త

## పంపరి శంకర్‌కు జీనియస్ బుక్ ఆఫ్ ద రికార్డు అవార్డు

వేములవాడ, ప్రభాతవార్త.



హైదరాబాద్‌లో త్యాగరాజ దాన సభలో సోమవారం జీనెస్ బుక్ ఆఫ్ రికార్డ్ ఇంటర్నేషనల్ అవార్డులను ప్రదానం చేశారు. వేములవాడకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ పంపరి శంకరయ్యకు ఈ అవార్డు దక్కింది. తను చేసిన సేవలను గుర్తించిన జనకళ నిర్వహకులు అవార్డులను ప్రదానం చేశారు. వీరితోపాటు సీనియర్ జర్నలిస్ట్ ఎడ్ల చంద్రశేఖర్, దూలం సంపత్‌లకు అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాకారులు నృత్యాలు, గానాలు, సంస్కృత కార్యక్రమాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో జీ న్యూస్ బుక్ ఆఫ్ రికార్డ్ చీఫ్ కో ఆర్డినేటర్ బంగి నరేందర్ గౌడ్, కో ఆర్డినేటర్ జవ్వాజి అంజయ్య గౌడ్, మీడియా టుడే ఎండి డాక్టర్ కోటేశ్వర్ రావు, డాక్టర్ గూడ రాజేశ్వర్, మాగంటి ప్రసాద్ బాబు తదితరులున్నారు.

## గణనాథునికి ప్రత్యేక పూజలు

చందుర్తి, ప్రభాతవార్త.



గణేష్ నవరాత్రుత్సవాల్లో భాగంగా చందుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకునికి సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతి రోజు ఉదయం, సాయంత్రంకు గణనాథునికి పూజలు నిర్వహిస్తున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, నాయకులు గొట్టే ప్రభాకర్, పులి సత్యం, గ్రామ శాఖ అధ్యక్షులు దారం చంద్రం, లింగంపల్లి అజయ్, తిరుపతి తదితరులున్నారు.

## రాజన్నను దర్శించుకున్న ప్రభుత్వ విప్

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కోడె మొక్కులను చెల్లించుకున్న అనంతరం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి కల్యాణ మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేశారు. ఆలయ పర్యవేక్షకులు తిరుపతి రావు శాలువాతో సత్కరించి, లడ్డూ ప్రసాదం అందజేశారు. వీరి వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్ తదితరులున్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో పోషణమాసం

మానకొండూర్, ప్రభాతవార్త :



మండల పరిధిలోని వెల్ది గ్రామంలోని రెండు అంగన్వాడీ కేంద్రాలలో సోమవారం పోషణ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ వెంకటలక్ష్మి మాట్లాడుతూ గర్భిణీ, బాలింతలు పౌష్టికాహారాన్ని తీసుకున్నప్పుడే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రతినెల వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పాలు, గుడ్లు, పండ్లు, కూరగాయలు, చిరుధాన్యాలు తీసుకోవడం వల్ల గర్భిణీ, బాలింతలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ముందుగా పిల్లలకు అక్షరాభ్యాసం చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వప్న, ఉపాధ్యాయురాలు సల్మా, పీహెచ్ఎస్ రుద్రారెడ్డి, ఏఎన్ఎం సుమతి, అంగన్వాడీ టీచర్లు ఆర్.పద్మజ, ఎన్.పద్మజ, ఆశావర్కర్లు ఏ.భాగ్య, భాగ్యలక్ష్మి, కే.లక్ష్మి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పోస్టు ఆఫీస్‌ను తనిఖీ చేసిన పోస్టల్ ఇన్స్పెక్టర్

మానకొండూర్, ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని లక్ష్మీపూర్ గ్రామ బ్రాంచ్ పోస్టు ఆఫీసును సోమవారం పోస్టల్ ఇన్స్పెక్టర్ ఏ.మోహన్ తనిఖీ చేశారు. లక్ష్మీపూర్ గ్రామ పోస్ట్ మాస్టర్‌గా పనిచేసిన పురంశెట్టి వెంకటేష్‌కు ఇటీవల నిర్వహించిన ఫలితాలలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా ఉద్యోగం సాధించాడు. ఇందులో భాగంగా పోస్టల్ అకౌంట్స్ వెరిఫికేషన్, పోస్ట్ ఆఫీస్ ఖాతా బుక్స్‌ను పోస్టల్ ఇన్స్పెక్టర్ ఏ.మోహన్ తనిఖీ చేశారు. తనిఖీ చేసిన నివేదికను జిల్లా అధికారులకు అందజేయనున్నట్లు పోస్టల్ ఇన్స్పెక్టర్ మోహన్ తెలిపారు.

### పోస్టు మాస్టర్ వెంకటేష్‌కు ఘనంగా సన్మానం

మనకొండూర్ మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామ పోస్ట్ మాస్టర్‌గా విధులు నిర్వహించిన పురంశెట్టి వెంకటేష్ పంచాయతీరాజ్ ఇంజనీర్ విభాగంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా ప్రభుత్వ ఉద్యోగం ఇటీవల సాధించాడు. గ్రామానికి చెందిన వెంకటేష్ పోస్ట్ మాస్టర్‌గా ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామస్తులతో కలిసి మెలిసి ఉండేవాడని, విధినిర్వహణలో ప్రజల మనసుల్లో నిలిచారని, అలాంటి మంచి వ్యక్తి గ్రామం నుండి వెళ్లిపోవడం బాధాకరంగా ఉందని గ్రామస్తులు తెలిపారు. ఉద్యోగం సాధించిన వెంకటేష్‌కు గ్రామస్తులు ఘనంగా సన్మానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు

రుద్రంగి, ప్రభాతవార్త.



రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ప్రజా కవి కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలను ఉపాధ్యాయులు సోమవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు తెలంగాణ పదాల పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు మాట్లాడుతూ కాళోజీ జయంతిని తెలుగు భాష దినోత్సవంగా జరుపుకుంటామని అన్నారు. ఆయన తెలంగాణ భాష అభివృద్ధికిచేసిన సేవలను, నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన తీరును గుర్తు చేశారు. తెలంగాణ బిడ్డలుగా ప్రతీ ఒక్కరూ మన తెలంగాణ భాషను గౌరవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, పాఠశాల డైరెక్టర్లు తీపి రెడ్డి వెంకటరెడ్డి, ఎర్రం గంగ నర్సయ్య, పడాల సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా క్రీడా ప్రాంగణం

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండల రూరల్ గ్రామమైన జాబితా పూర్ క్రీడా ప్రాంగణం నిరుపయోగంగా కనీస వసతులు విద్యార్థులకు కల్పించకుండా క్రీడా ప్రాంగణం మొత్తం పనికిరాని చెట్లతో అస్తవ్యస్తంగా చిన్న పాటి అడవిని తలపి స్తుంది. వర్షం నీరు చెట్ల పొదలలో నిల్వ ఉండడం వలన పొదల్లో దోమలు ఎక్కువగా వ్యాప్తి చెందుతున్నాయని విద్యార్థులు ఆటలాడే ప్రదేశంలో కనీస వసతులు లేక దోమల బెడదతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా అధికారులు స్పందించి క్రీడా ప్రాంగణాన్ని ఆటలాడేందుకు సిద్ధపరచాలని గ్రామస్తులు విద్యార్థులు కోరుతున్నారు.

## ఘనంగా కాళోజి వేడుకలు

భీమారం,ప్రభాతవార్త :



భీమారం మండలం మన్నెగూడెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం రోజున పాఠశాల ఉపాధ్యా యులు కాళోజీ నారాయ ణరావు జయంతి వేడుకగా ఘనంగా నిర్వహిం చారు. మొదటగా కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తొలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆయన అందించిన సేవలను కొనియాడారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మామిడిపల్లి శ్రీనివాస్ తెలంగాణ భాష,యాస గురించి పిల్లలకు వివరించడం జరిగింది. ఈ ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంలో భాగంగా కల్వకోట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అందె రాజేంద్రప్రసాద్ పాఠశాలను సందర్శించి మూడు,నాలుగు,ఐదు తరగతుల విద్యార్థుల తెలుగు,ఆంగ్లం,గణిత సామర్థ్యాలను పరిశీలించడం జరిగింది. అలాగే వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించవమని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సూచించడం జరిగింది. అలాగే పిల్లలకు చేతులు ఎలా శుభ్రపరుచుకోవాలో సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మామిడిపల్లి శ్రీనివాస్,అందె రాజేంద్రప్రసాద్,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు సోమవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జయంతి పురస్కరించుకుని కాళోజీ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు. కాళోజీ నారాయణరావు సేవలు యావత్తు తెలంగాణ ప్రజలకు చిరస్మరణీయమని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాజేందర్, జూనియర్ అసిస్టెంట్ ఆరిఫ్, బిల్‌కలెక్టర్ మధు, అటెండర్ గౌస్, కారోబార్ పంతులు వారి సత్యనారాయణ, కంప్యూటర్ ఆపరేటర్ దేశెట్టి శిల్ప, నర్సింలుతో పాటు పలువురు పాల్గొన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కాళోజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయలక్ష్మితో పాటు అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త



## నిజాం నిరంకుశ పాలనపై కలం ఎక్కు పెట్టిన ప్రజా కవి కాళోజీ

**- మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు**

ముత్తారం, ప్రభాతవార్త.



నిజాం నిరంకుశ పాలనపై కలం ఎక్కు పెట్టిన ప్రజా కవి కాళోజీ నారాయణ రావు అని ముత్తారం మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు అన్నారు. కాళోజీ నారాయణ రావు జయంతిని ముత్తారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ నారాయణ రావు చిత్ర పటానికి ఆయన పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ మిట్ట శ్రీనివాస్, ఎఎన్ఎంలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కాళోజీ జయంతి

ముత్తారం, ప్రభాతవార్త.



ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ముత్తారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కాళోజీ నారాయణ రావు జయంతి, తెలుగు దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ జీఎన్ రావు ఆధ్వర్యంలో ఈ వేడుకలను చేపట్టారు. ఈ సందర్భంగా కాళోజీ నారాయణ రావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం విద్యార్థులకు వ్యాస రచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ కో ఆర్డినేటర్ జంగపల్లి రాజేశం, లింగమూర్తి, బన్సిలాల్, చంద్రమౌళి, శ్రీనివాస్, సంపత్, రాజు, అధ్యాపకులు పి.జయ, ఎన్.జెరుషా, కె.రుక్మి, ఎన్.పూర్ణ చందర్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.

ప్రజా కవి కాళోజీ నారాయణ రావు జయతి వేడుకలను చందుర్తి మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. చందుర్తి తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాస్, మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ రమాదేవి కాళోజీ చిత్ర పటానికి నివాళి అర్పించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు కాళోజీ జీవితం, సాహిత్యం అనే అంశాలపై వ్యాస రచన పోటీలు, తెలంగాణ యాసపై చర్చాగోష్టులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ కృపాకర్ మాట్లాడుతూ ప్రజా కవి కాళోజీ పుట్టుక నాది-చావు నీది బతుకంతా దేశానిది అని తన జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేసిన మహనీయుడని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రమేష్‌బాబు, జగన్, తిరుపతి, మోహన్ కుమార్, రమేష్, సుమలత, సంజీవయ్య, శ్రీనివాస్, సుమన్, కొండల్ రెడ్డి తదితరులున్నారు.

# అంతర్జాతీయ మైన్స్ రెస్క్యూ పోటీల్లో పాల్గొనబోయే సింగరేణి జట్టుకు అభినందనలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ఈ నెల 15 నుంచి 20వ తేదీ వరకు కొలంబియా దేశంలో జరుగనున్న అంతర్జాతీయ మైన్స్ రెస్క్యూ పోటీలలో పాల్గొనబోయే సింగరేణి జట్టుకు మైన్స్ రెస్క్యూ స్టేషన్ రామగుండంలో సోమవారం అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రపంచ స్థాయిలో జరిగే ఈ పోటీలలో సింగరేణి జట్టు డైరెక్టర్ ప్రాజెక్ట్ ప్లానింగ్ ఎంవికె శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొలంబియా దేశంలో తలపడనుంది. వీరితోపాటు రెస్క్యూ సూపరింటెండెంట్ బింగి మాధవ రావు టీం మెనేజర్‌గా వ్యవహరించనున్నారు. 45 రోజుల కఠోర శిక్షణలో జట్టు సభ్యులు రెస్క్యూ రికవరీ, ఫైర్ ఫైటింగ్, రోప్ రెస్క్యూ, ఫస్టయిడ్, రెస్క్యూ స్కిల్స్ విభాగంలో శిక్షణ పొందారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి జీఎం రెస్క్యూ మాట్లాడుతూ పోటీలలో అత్యుత్తమ ప్రతిబ కనబరిచి సంస్థ ఖ్యాతిని చాటాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రెస్క్యూ జీఎం కె.శ్రీనివాస్ రెడ్డి, రెస్క్యూ సూపరింటెండెంట్ మాధవ రావు, ఇన్‌స్ట్రక్టర్స్ భాస్కర రెడ్డి, ఎ.నరసింహ మూర్తి, టీం కోచ్‌లు, టీం సభ్యులు తదితరులున్నారు.

# 108లో ప్రసవం...

**- చాకచక్యంగా వ్యవహరించిన మెడికల్ టెక్నీషియన్**

**- పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చిన తల్లి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి మండలం తురకల మద్దికుంట గ్రామానికి చెందిన కలవేన శారద సోమవారం 108 అంబులెన్స్‌లో ప్రసవించింది. పురిటి నొప్పులతో బాధ పడుతుండగా కుటుంబ సభ్యులు 108కు సమాచారం అందించారు. హుటాహుటిన 108 సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని పెద్దపల్లి మాతా శిశు ఆరోగ్య కేంద్రంకు తరలించే క్రమంలో ఆమెకు పురిటి నొప్పులు అధికమయ్యాయి. వెంటనే 108 ఎమర్జెన్సీ మెడికల్ టెక్నిసియన్ నిమ్మతి శ్రీనివాస్ చాకచక్యంగా వ్యవహరించి పైలట్ హబీబ్ సహకారంతో, కాల్ సెంటర్ వైద్యుని సలహా మేరకు నియమ, నిబంధనలు అనుసరించి ప్రసవం



చేశారు. దీంతో ఆ మహిళ పండంటి ఆడ బిడ్డకు జన్మనచ్చింది. ప్రస్తుతం తల్లిబిడ్డలు క్షేమంగా ఉన్నారు. పెద్దపల్లిలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంకు తదుపరి చికిత్స నిమిత్తం తరలించారు. సకాలంలో స్పందించిన 108 సిబ్బంది నిమ్మతి శ్రీనివాస్, పైలట్ హబీబ్‌లను అభినందించారు. కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# యన్.హెచ్. 163 పై వీధి కుక్కల స్వైర విహారం

**పసర చౌరస్తాలో వీధి కుక్కలతో ప్రజల పరేషాన్..**

**పాదచారులను, వాహన చోదకులను బెంబేలెత్తిస్తున్న కుక్కలు..**

**అధికారులు కుక్కల బెడదపై సప్రందించాలని ప్రజలు వేడుకోలు..**

గోవిందరావుపేట, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త :



పసర చౌరస్తా 163వ జాతీయ రహదారిపై వీధి కుక్కలు రెచ్చిపోతున్నాయి. సోమవారం పసర గ్రామపంచాయితీ పరిధిలోని నిత్యం ఏదో ఒక చోట మహిళలు, వృద్ధులు, చిన్నారులపై వీధి కుక్కల స్వైర విహారం చేస్తున్నాయి. గత నాలుగు సంవత్సరాల నుంచి కుక్కలకు స్కిన్ ఎలర్జీ వ్యాధి విపరీతంగా వస్తుంది. వీధి కుక్కల బెడను నివారించేందుకు అధికారులు ఎలాంటి చర్యలు తీసు కోవడం లేదని పసర గ్రామస్తులు వాపోతున్నారు. వీధి కుక్కల గుంపులు ఉన్న ప్రాంతాల వైపుగా వెళ్లాలంటేనే మహిళలు హడలెత్తిపోతున్నారు. భయం గుప్పెట్లో పెట్టుకొని వెళ్లాల్సి వస్తోందని పసర, రాంపూర్, అభ్యుదయ కాలనీ మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పసర గ్రామపంచాయతీ పరిధిలోని మేడారం వెళ్లే రహదారిలో మహిళలు మంగళవారం నాడు కూరగాయల మార్కెట్‌కు వెళ్లాలంటే వీధిలో ఉన్న గుంపులు గుంపులుగా ఉన్న కుక్కలను చూసి మహిళలు భయపడుతున్నారు. రామాలయం గుడి ప్రాంతంలో పదుల సంఖ్యలలో గుంపులు గుంపులుగా వీధి కుక్కలు సంచరించడంతో హనుమకొండ నుంచి పసరకు వచ్చే నైట్ ఆల్ట్ బస్సు రాత్రి 12 గంటల సమయంలో వస్తుంది. ఆ సమయంలో పసర చౌరస్తా నుండి కాలినడకన వెళ్లే వారిని కుక్కలు మీద పడివిచక్షణ రహితంగా కరిసిన సందర్భాలు ఉన్నాయి. రామాలయం గుడి సమీపం నుంచి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల వరకు ప్రాణాలను ఆరచేతిలో పెట్టుకొని వెళ్లే పరిస్థితి అని పలువురు వాపోతున్నారు. రామాలయం గుడి సమీపంలో చికెన్ సెంటర్‌ల యజమానులు చికెన్ వ్యర్థాలను రోడ్లమీద వేయడంతో, చికెన్ సెంటర్‌లను అడ్డాలుగా ఏర్పరచుకొని గుంపులు గుంపులుగా పదుల సంఖ్యలలో వీధి కుక్కలు సంచరిస్తున్నాయి. అదేవిధంగా స్కూల్‌కి వెళ్లే విద్యార్థిని, విద్యార్థులు, సైకిళ్లపై వెళ్లే వారిని చిన్న పిల్లలును మహిళలను, ద్విచక్రదార్లకు అడ్డు వచ్చి కింద పడిన సందర్భాలు కూడా ఉన్నాయి. వాహనదారులపై మీద పడి దాడుల్లో పలువురు గాయాల పాలయ్యారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆసుపత్రిలో ప్రతి నెల కుక్కల స్వైర విహారంలో పసర గ్రామం నుండి 40 నుంచి 50 కేసులు వస్తున్నాయని డాక్టర్ మధు చరవాణిలో తెలిపారు. చికిత్స పొందుతున్న సంఘటనలు వెలుగు చూస్తున్న అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పసర, మొద్దులగూడెం, రాంపూర్ కాలనీలో విచ్చలవిడిగా సంచరిస్తోన్న వీధి కుక్కల సమస్యను పరిష్కరించడంలో అధికారులు విఫలమైతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధికుక్కల బారి నుంచి ప్రజలను కాపాడలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సెంట్రలైజ్డ్ కిచెన్ విధానం విరమించుకోవాలి

గోవిందరావుపేట, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త :

సెంట్రలైజ్డ్ కిచెన్ విధానం ద్వారా పాఠశాల వంట కార్యక్రమాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించే విధానాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని, మధ్యాహ్నం భోజన పథకం వర్క్ యూనియన్ ఏఐటీయూసీ గోవిందరావుపేట మండల కమిటీ నాయకురాలు సామల రమ, కమిటీ సభ్యులతో కలిసి సోమవారం గోవిందరావుపేట మండల విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సామల రమ, సమ్మక్కలు మాట్లాడుతూ, సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని విరమించుకోవాలని, హరే రామ, హరికృష్ణ ప్రతినిధులతో చర్చించి అమలు చేయనున్న సెంట్రల్ లైజ్‌డ్ కిచెన్ విధానం వల్ల వంట కార్మికులు వీధిన పడే ప్రమాదం ఉందని అన్నారు. గత 22 సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన పథకం ద్వారా నా తోటి కార్మికులు వంటలు చేస్తూ మనీ, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నామన్నారు. వంట కార్మికులకు ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన పదివేల వేతనాన్ని వెంటనే అందించాల డిమాండ్ చేశారు.

# పీఆర్టీయుటీఎస్ మండల కార్యవర్గం ఎంపిక

వెంకటాపూర్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :



పీఆర్టీయుటీఎస్ వెంకటాపూర్ మండల కార్యవర్గం సమావేశం సోమవారం కోకిల శ్రీరంగం అధ్యక్షతన జరిగింది. ములుగు జిల్లా అధ్యక్షులు కాసర్ల రమేష్, ప్రధాన కార్యదర్శిగా వేం యాకూబ్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు దేవుల పల్లి సత్యనారాయణలు హాజరుకాగా, మొదట కార్యదర్శి నివేదిక చదివి వినిపించారు. అనంతరం నామినేషన్‌లు స్వీకరించారు. అధ్యక్షుడిగా అడిచర్ల రాజయ్య, ప్రధాన కార్యదర్శిగా బొంతల కమలాకర్, అసోసియేట్ అధ్యక్షులుగా వేల్పుల రమేష్, మహిళా ఉపాధ్యక్షులు పూర్ణిమ, కార్యదర్శిగా పోతునూరి రమేష్‌లు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈ కార్యక్రమానికి ఎలక్షన్ ఆఫీసర్స్‌గా కణతల నాగేశ్వర్ రావు, పాద్య తులసీరాం, జిలాలన బాధునయలు సూత్రాల రవి, రాష్ట్ర బాధ్యులు పెండ్యాల సలేంద్రం, వేల్పుగొండ రవీందర్, బండి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆసరాపెన్షన్స్,సదరం సర్టిఫికెట్ ఇప్పిస్తానని వేలల్లో వసూల్

**టార్గెట్‌గా పేద,అమాయక వృద్దులు,వితంతువులు,వికలాంగులు**

**అసరా భాధిలునమ్మేలా మండలఅధికారులతో అంటాకాగుతున్నా వైనం**

**పేద ఆసరాపెన్షన్ భాధితులే టార్గెట్‌గా బడా వసూల్**

ప్రభాతవార్త కన్నాయిగూడెం

చూస్తే పేదకుటుంబం వికలాంగుడే,అసరా పెన్షన్ తీసుకుంటాడు,అసరా పెన్షన్‌దాలుకు అండగా ఉంటానంటాడు కాని అసరా పెన్షన్ భాధితుల నుండి వేలల్లో వసూల్‌కు పాల్పడతాడటా,లక్షల్లో కూడ పెట్టుతాడటా,తర్వాత ప్రభుత్వం అసరా పెన్షన్ కొత్త పేర్లను విడుదల చేసినప్పుడు వస్తాయని హూకుం పలుకుతాడటా.కన్నాయిగూడెం మండలం లో ఓ గ్రామనికి చెందిన వికలాంగ యువకుడు సదరం సర్టిఫికెట్స్, ఆసరా పెన్షన్స్, ఇప్పిస్తానని అసరా పెన్షన్స్ భాధితుల నుండి వేలల్లో రుపాయలు వసూల్‌కు పాల్పడుతున్నాడని మండల వ్యాప్తంగా చర్చించుకుంటున్నారు. న్నాయిగూడెం మండల గ్రామలతోపాటు జిల్లాలో పలు మండలల్లో అసరాపెన్షన్ భాధితుల నుండి వసూల్ చేస్తున్నాడనేది బహిరంగా రహస్యమే ఈవ్యవహరం గత పది సంవత్సరాలనుండి చాపకిందనీరుల కొనసాగిస్తు లక్షల్లో వసూల్ చేసినట్టు విశ్వసనియా సమాచరం.అత్యంతకడుపేదరికంలో తినడానికి తిండిలేని పరిస్థిలో ఉన్నా ఆధివాసి,గిరిజన,గోట్టికొయ,దళిత వెనకబడిన గూడెల కుటుంబలలోని వికలాంగులు ,వితంతువులు, కడువృద్ధుల వారి పేదరిక అవసరాను అతడు టార్గెట్‌గా చేసుకొని వారికి ఆసరా పెన్షన్స్, సదరం సర్టిఫికెట్ ఇప్పిస్తానని మాయమాటాలు చెప్పి, నమ్మించి తొటి భాదితులు అనేది కనికరించకుండా ఈ వసూల్లాకు పాల్పడుతున్నాడని మండలంలో బలమైన వాదన ఉంది.ఇధి ఇలాఉండగా వసూల్‌రాజా వసూల్ తీరును అసరా పెన్షన్ భాధితులు నమ్మెలాగా వసూల్‌రాజా సంబంధిత ఐకెపి,మండలంలో కొందరి ఆధికారులతో అంటకాగుతూ వ్యవహరించడం మరొ బలమైన అంశం ఈ వ్యవహారం అంత చూస్తుంటే అతనే ఈ వ్యవహారం నడిపిస్తున్నాడా లేదా తెరా వెనుక ఎవరైనా సంబంధిత అధికారుల కనుసైగల్లో ఈ వసూల్ దందాకు తెరాలేపరా అనేఅనుమానం ప్రజల్లో బలంగా ఉంది.దీనికి తోడు మండలంలో సంబందిత ఓ ప్రభుత్వశాఖలో పదిసంవత్సరాలపైనుండి తిష్టవేసి కుర్చున్నా ఉద్యోగుల ప్రోద్భులంఏమైనా ఉందవేసిచూడాలి.అదేవిధంగా అసరాపెన్షన్ భాధితుల నుండి వసూల్‌కు పాల్పడ్డ వ్యక్తిని గుర్తించి జిల్లా పాలనా అధికారులు,మండల అధికారులు చట్టరిత్యా చర్యలు తీసుకుంటారా,అసరా పెన్షన్ వసూల్ బాధితులకు అసరాగా అండగా ఉంటారా వేసిచూడాలి.

# కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ పార్టీ

ప్రభాతవార్త కన్నాయిగూడెం

గుర్రేవుల గ్రామనికి చెందిన కాంగ్రెపార్టి కార్యకర్త కోవ్వూరి రోశయ్య తల్లి పోషక్క పెద్దకర్మ సందర్భంగా కాంగ్రెస్ మండల నాయకుల అద్వర్యంలో 50కేజిల బియ్యం సహయంగా అందజేసారు.ఈ సందర్భంగా గ్రామ అద్యక్షుడు మంగళవాపు సత్యం మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టి కార్యకర్తలకు అండగా ఉంటుందని అన్నారు. కాంగ్రెస్‌పార్టి మండల అద్యక్షుడు అప్సర్‌పాషా,సినియర్ నాయకుడు పూజరి సత్యనారాయణ, శ్రీధర్,కాంగ్రెస్‌పార్టి కార్యకర్తలు పాల్గోన్నారు.

# ప్రజావాణి సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలి





## - ప్రజావాణి ఫిర్యాదులు 61 - జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు సత్వర పరిష్కారం మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు,వినతులను అదనపు కలెక్టర్లు పి.రాంబాబు గౌతంరెడ్డిలతో కలిసి స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని,అధికారులు వారి శాఖల వారీగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాదాన్యత ఇవ్వాలని అన్నారు.ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 61 ఫిర్యాదులు,వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అదికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పి.రాంబాబు, గౌతంరెడ్డి, జగిత్యాల,మెట్‌పల్లి ఆర్డీవోలు,మదుసూదన్,శ్రీనివాస్,కలెక్టరేట్ ఏవో హన్మంతరావు, వివిధ జిల్లా స్థాయి అధికారులు,కలెక్టరేట్ పర్యవేక్షకులు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే తరానికి స్ఫూర్తి కాళోజి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కాళోజీ నారాయణరావు రచనలు ప్రస్తుత తరానికి, భవిష్యత్తు తరానికి స్ఫూర్తిదాకయకమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కాళోజి జయంతి వేడుకలను కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించారు. కాళోజి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రచనల ద్వారా ప్రజా చైతన్యలో కీలకపాత్ర పోషించిన కాళోజీ చిరస్మరణీయులని అన్నారు. కాళోజి రచనలు ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేస్తాయని, అన్యాయంపై పోరాడేలా చేస్తాయని తెలిపారు. అక్షరం ద్వారా లక్షల మందిని కదిలింప చేయవచ్చనే ఆయన ఆలోచనను నేటితరం యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్‌లు లక్ష్మీ కిరణ్, ప్రఫుల్ దేశాయ్, ట్రైని కలెక్టర్ అజయ్



యాదవ్, జిల్లా రెవెన్యూ అధికారి పవన్ కుమార్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

## జిల్లా సందీప్ కుమార్ ఝ



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** ప్రజావాణిలో కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించి అర్జిలు వినతులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబందిత ప్రభుత్వ శాఖలు జిల్లా స్థాయి అధికారులను ఆదేశించారు. సమీకృత కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 97 దరఖాస్తులను ప్రజల నుండి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ జిల్లా అధికారులు తదిలరులు పాల్గొన్నారు.

## బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే కార్యక్రమం

### - జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ - గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 16 ఫిర్యాదులు స్వీకరణ

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** ప్రజల నుండి స్వీకరిచంన ప్రతి ఫిర్యాదుపై సంబందిత అధికారులు బాధితులకు స్వతర న్యాయం అందించాలని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు. సోమవారం పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌డే లో ప్రజల నుండి 16 ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ప్రతి సోమవారం గ్రీవెన్స్‌డే ఉదయం 10గంటల నుండి 3గంటల వరకు ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని అన్నారు.గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యాదులు సత్వర పరిష్కరించేలా చర్యలు తీసుకోవలని అధికారులను ఆదేశించారు.



# ప్రజావాణి కార్యక్రమం వాయిదా

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** హైదరాబాద్ మహాత్మారావు బాపు రావుపూలే ప్రజాభవన్‌లో మంగళవారం జరిగే ప్రజావాణి కార్యక్రమం బుధవారానికి వాయిదా వేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజాభవన్‌లో 16వ ఆర్థికసంఘం సమావేశాలు జరుగుతున్న ందున మంగళవారం నాడు నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమం బుధవారానికి వాయిదా వేసినట్లు ఆయన తెలిపారు.ఈ మార్పును గమనించి ఆర్జీదారులు బుధవారం నాడు ప్రజావాణి కార్యక్రమానికి హాజరు కావాలని కలెక్టర్ అట్టి ప్రకటనలో తెలిపారు.



# రాజన్నను దర్శించుకున్న కామారెడ్డి ఎమ్మెల్యే

**వేములవాడ, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణా రెడ్డి దంపతులు సోమవారం దర్శించుకున్నారు. కోడె మెుక్కులను చెల్లించుకొని, అనంతరం స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి కల్యాణ మండపంలో ఆలయ అర్చకులు ఎమ్మెల్యే దంపతులకు వేదోక్త ఆశీర్వచనం చేశారు. ఆలయ పర్యవేక్షకులు వరి నర్సయ్య ఎమ్మెల్యేకు శాలువా కప్పి లడ్డూ ప్రసాదం అందజేశారు. వీరి వెంట ప్రొటోకాల్ పర్యవేక్షకులు అశోక్, ఎడ్ల శివతోపాటు బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ ఉన్నారు.



# ఔట్ పేషెంట్ వార్డును ప్రారంభించిన కేంద్ర మంత్రి



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** రేకర్తి కంటి ఆసుపత్రిలో ఆధునకరించిన ఔట్ పేషెంట్ వార్డును సోమవారం యూనియన్ మినిస్టర్ ఆఫ్ స్టేట్ హోమ్ అఫైర్స్, మెంబర్ ఆఫ్ పార్లమెంట్ బండి సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గంలో కల ఏకైక చారిటబుల్ కంటి దవాఖాన, ఆ తరువాత ఆసుపత్రిలోని పలు వార్డులను సందర్శించి ఆసుపత్రిలోని శుభ్రతను, ఆసుపత్రి సిబ్బంది, డాక్టర్‌లను వారు ఆసుపత్రికి క్రమశిక్షణతో సేవలను అభినందించారు. ఆసుపత్రిలోని పలు ఆధునికమైన పరికరాలను చూసి అభినందించారు. కట్రాక్ సర్జరీస్ కాకుండా రెటీనా, గ్లకోమా, మెల్లకన్ను సేవలను తెలుసుకొని ఆసుపత్రి యాజమాన్యాన్ని అభినందించారు. ఆసుపత్రి గురించి తనవంతు సహకారం అందజేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కొండ వేణు మూర్తి, వైస్ చైర్మన్ చిదుర సురేష్, కార్యదర్శి ప్రకాష్ హోల్ల, కోశాధికారి బొమ్మ పవన్ కుమార్, డాక్టర్ మురళీధర్ రావు, కోల అన్నారెడ్డి, ముక్క శరత్ కృష్ణ, మ్యడం శివకాంత్, లంబు సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు ఇబ్బందులు లేకుండా సరైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలి

## - రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్




**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధిపై సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిధిగా రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరైయ్యారు. ఆసుపత్రిలో ఉన్న దీర్ఘకాలిక సమస్యలు, వస్తున్న రోగులు, డాక్టర్ల సంఖ్య తదితర అంశాలపై చర్చ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. హాస్పిటల్‌లో రోగులకు ఇబ్బందులు లేకుండా సరైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. హాస్పిటల్‌లో అవసరమైన ఏసీలు ఏర్పాటు చేసేందుకు సీఎస్ఆర్, ఎస్‌డీఎఫ్ నిధుల నుండి తాను, డ్రైనేజీ వ్యవస్థ మున్సిపల్ కమీషనర్, హాస్పిటల్‌కు అవసరమైన పరికరాలు, మందులు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, అంబులెన్స్ రిపేర్‌కి తక్షణ అవసరం కింద 9 లక్షలు జిల్లా కలెక్టర్ విడుదల చేస్తారని తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, విజయ రమణరావు, కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి, ప్రఫుల్ దేశాయ్, హాస్పిటల్ సూపరిండెంట్, తదితర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్లు జె.అరుణశ్రీ, జివి.శ్యాం ప్రసాద్ లాల్‌తో కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత ఇచ్చి అర్జీలదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ శాఖల సంబంధిత అధికారులు తదితరులున్నారు.